TIMES OF VARTHA (16-12-23)ff_times of varha main (13-2).qxd 12/16/2023 6:03 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శనివారం, 16 - డిసెంబర్- 2023 | సంపుటి : 16 | సంచిక : 163 | పేజీలు 09 | వెల : 6/-

సిద్ధిపేట జిల్లాలో

దారుణం

- గన్‌తో భార్యా పిల్లలను కాల్చి తానూ ఆత్మహత్య
- కలెక్టర్ గన్‌మెన్ ఆకుల నరేశ్ దురాగతం
- ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు

సిద్ధిపేట,డిసెంబర్15 : సిద్ధిపేట జిల్లా చిన్నకోడూ రు మండలం రాముని పట్లలో శుక్రవారం దారు ణం జరిగింది. కలెక్టర్ వద్ద గన్‌మెన్‌గా పనిచేస్తు న్న వ్యక్తి భార్యాపిల్లలను కాల్చి తానూ ఆత్మహత్యకు పా ల్పడ్డాడు. ఈఘటన స్థానికంగా కలకలం రేపిం ది. గన్‌మెన్ నరేశ్ తన భార్య, ఇద్దరు పిల్లలను చంపిన అనంతరం గన్‌తో తానూ కాల్చుకుని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. సిద్ధిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ వద్ద గన్ మెన్ గా పని చేస్తున్న ఆకుల నరేష్, తన భార్య చైతన్య, కుమారుడు రేవంత్, కుమార్తె హిమశ్రీతో కలిసి చిన్నకోడూర్ లోని రామునిపట్లలో నివాసం ఉంటున్నారు. శుక్రవారం నరేశ్ విధులకు వెళ్లకుండా ఇంటి వద్దే ఉన్నాడు. తన వెంట తెచ్చుకున్న 9 ఎంఎం పిస్టల్ తో భార్య, పిల్లలను కాల్చేశాడు. అనంతరం తానూ కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విధులకు రాకపోవడంతో అనుమానం వచ్చిన సిబ్బంది ఇంటికి వెళ్లి చూడగా రక్తపు మడుగులో ఉన్న నలుగురిని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం శవాలను ఆస్పత్రికి తరలించారు. వీరి ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణమా.? లేక కుటుంబ కలహాలు కారణమా.? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా అని పోలీసులు ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో స్థానికంగా విషాదం నెలకొంది. అయితే అప్పుల విషయంలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగినట్టు సమాచారం. ఈ గొడవల కారణంగా స్కూలుకు వెళ్లిన పిల్లలను ఇంటికి తీసుకువచ్చిన నరేష్.. ఆవేశంగా తన దగ్గర ఉన్న గన్‌ను తీసుకొని మొదటగా పిల్లలను కాల్చి తర్వాత భార్యను.. ఆపై తనకు తాను కాల్చుకుని మృతి చెందాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

యాదాద్రి భువనగిరి జిల్లాలో పుట్టగొడుగుల

అక్రమ నిర్మాణాలు

- కేంద్రంలో పుట్టగొడుగుల పుట్టుక వస్తున్న అక్రమ నిర్మాణాలు
- నిద్ర నటిస్తున్న మున్సిపల్ అధికారులు..
- అన్యక్రాంతమౌతున్న కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తులు..
- మున్సిపాలిటీ స్థలాలు, వక్ఫ్, పోరంబోకు, పారిశ్రామిక వాడలలో చెరువు నాలాలలో నిర్మాణాలు
- మున్సిపల్ స్థలాలను గప్పుప్ బండ్లు, సెల్ సిమ్ముల రీఛార్జ్ విక్రేతలు, టీ స్టాల్స్‌లను కిరాయికిస్తున్న ప్రైవేట్ మడిగేల యజమానులు
- సర్వే నెంబర్ 139,157 ప్రభుత్వ అసైన్డ్ స్థలాలలో నాలుగు అంతస్థుల ప్రైవేట్ కాలేజీ భవన నిర్మాణాలు
- భువనగిరి ఆర్డీవో కార్యాలయం పక్కనే చెరువు నాలాలలో అక్రమ లేఔట్లు..
- అవినీతి అధికారులపై విచారణ చేపట్టాలని పట్టణ ప్రజల డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అక్రమ భవన నిర్మాణాలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ పోరంబోకు స్థలాలు, ప్రధాన రోడ్ల పక్కనే కలిగి ఉన్న స్థలాలు, రోడ్డు వెడల్పు కార్యక్రమాలు భాగంగా వెలుగు చూసిన మున్సిపల్ స్థలాలు అన్యక్రాంత మౌతున్న విచారణ జరిపి కూల్చివేతలకు పాల్పడే మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అధికారులు గత పది సంవత్సరాలుగా కరువయ్యారు. భువనగిరి సబ్ కలెక్టర్ కార్యాలయం పక్కనే, మున్సిపల్ చైర్మన్ నివాస క్యాంపస్ పక్కనే కలిగి ఉన్న భువనగిరి పెద్ద చెరువునాల ప్రభుత్వ పోరంబోక్కు శిఖం భూములలో యువదేశ్చ గా ప్రైవేట్ వ్యక్తులు ప్లాట్లు చేసి విక్రయించేందుకు సిద్ధమవుతున్న చర్యలు చేపట్టే నాధుడు లేకపోవడంతో భవిష్యత్తులో ప్రకృతి విపత్తు తో భారీ వర్షపు వరదలు వేస్తే పట్టణంలోని పలు వార్డులు మునిగిపోయే ఆస్కారం ఉందని అధికారులకు తెలిసినప్పటికీ విజయం చేసే అధికారులు కరువయ్యారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ప్రజల దృష్టికి వచ్చిన ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, అక్రమ భవన నిర్మాణాలు, మునిసిపల్

మిగతా 6లో..

ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్

- నేరుగా నందినగర్ ఇంటికి చేరిక
- దిష్టితీసి ఇంట్లోకి తీసుకెళ్లిన కుటుంబ భ్యులు
- వెంట కెటిఆర్ తదిరులు
- కెసిఆర్ భద్రతను కుదించిన ప్రభుత్వం

2లో..

సిఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

తన కోసం ట్రాఫిక్ నిలిపివేయొద్దని ఆదేశం

హైదరాబాద్,డిసెంబర్15 : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.. తన కాన్వాయ్ కోసం ట్రాఫిక్‌ని ఆపవద్దంటూ పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తాను మామూలుగానే వెళతానని, తన కోసం ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని అన్నారు. తాను బయలుదేరడానికి చాలా సేపటి ముందు నుంచే ట్రాఫిక్ నిలిపివేయొద్దని పోలీసులకు సూచించారు. దీనివల్ల వాహనాదారులు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని ఈ విషయంలో మినహాయింపులు కల్పించే ఆలోచన చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా తన కాన్వాయ్ వెళ్లేలా చూడాలన్నారు. సాధారణ ట్రాఫిక్‌లోని తన కాన్వాయ్‌ని అనుమతించాలని సీఎం ఆదేశించారు. ఇక కాన్వాయ్ కోసం కొత్త కార్లను కొనద్దని, ప్రస్తుతం ఉన్న తెల్లరంగు కార్లకు నలుపు రంగు వేసి వినియోగిం చాలని ఆదేశించారు. ట్రాఫిక్, శాంతిభద్రతల విభాగం పోలీసులు సీఎం సూచనలపై సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోనున్నారు.

పదేండ్ల నిర్బంధం నుంచి

తెలంగాణ విముక్తి

- వందరోజుల్లో ఆరు గ్యారెంటీల అమలు
- ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తాం
- ఆరునెలల్లోనే ఉద్యోగాల భర్తీకి చర్యలు
- మెగా డిఎస్సీతో టీచర్ పోస్టుల భర్తీ
- ఆర్థిక వ్యవస్థాను గాడిలో పెడతాం
- శాఖలవారీగా శ్వేతపత్రాలు విడుదల చేస్తాం
- తొమ్మిదన్నరేళ్లలో వ్యవస్థలను నిర్వీర్యం చేశారు
- అన్నివర్గాలకు సమన్యాయం చేసేలా పాలన
- గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం వెల్లడి
- ఉభయ సభలను ఉద్దేశించి తమిళసై ప్రసంగం

హైదరాబాద్,డిసెంబర్15 : పదేళ్ల నిర్బంధ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిందని గవర్నర్ తమిళిసై అన్నారు. శుక్రవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రంగంలో దీనిని ప్రస్తావించారు. ప్రజాకవి కాళోజీ కవితతో గవర్నర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. మార్పు ఫలాలు ప్రజలకు చేరుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తొందర్లోనే అమలు చేస్తామని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. దివాళా తీసిన తెలంగాణ ఆర్థిక వ్యవస్థను గాడి పెడుతూనే సంక్షేమ పథకాలను, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. అలాగే రాష్ట్రంలో ఏర్పడ్డ కొత్త ప్రభుత్వానికి గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ అభిందనలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరాలని కోరుతున్నా. ప్రజాసేవలో విజయం సాధించాలని కొత్త ప్రభుత్వాన్ని కోరుతున్నానని గవర్నర్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్వాహకంతో విద్యుత్ సంస్థలు రూ.81,516 కోట్లు అప్పుల్లో ఉందన్నారు. 50 వేల 275 కోట్ల నష్టంలో విద్యుత్ సంస్థ కొనసాగుతుందని... పౌరసరఫరాల శాఖ 56 వేల కోట్లు అప్పుల్లో ఉందన్నారు. దాడి తప్పిన ఆర్థిక వ్యవస్థపై తమ ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. త్వరలో శాఖల వారీగా శ్వేత పత్రం విడుదల చేయనున్నట్లు చెప్పారు. గడిచిన తొమ్మిదిన్నర ఏళ్ళల్లో చాలా సంస్థలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. ప్రభుత్వ వ్యవస్థలు వ్యక్తుల కోసం పని చేసాయని తెలిపారు. కార్యనిర్వాహక వ్యవస్థలో విలువలను పునరుద్ధరిస్తా మని చెప్పారు. హైదరాబాద్‌లో ఇచ్చిన యువ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నామని గవర్నర్ ప్రసంగంలో చెప్పించింది ప్రభుత్వం. యువతకు తాము ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తామన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించి వచ్చే ఆరు నెలల్లో ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో నిరుద్యోగ యువత జీవితాలతో ఆడుకున్న టీఎస్పీఎస్సీ వ్యవస్థ ప్రక్షాళనకు ఇప్పటికే కార్యచరణ ప్రారంభించామని గవర్నర్ అన్నారు. ఏడాది లోపు రెండు లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీకి చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించారు. ఏ పార్టీ ఎమ్మెల్యే అయినా తమ ప్రభుత్వం సమాన

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 16-12-2023

ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్

- నేరుగా నందినగర్ ఇంటికి చేరిక
- దిష్టితీసి ఇంట్లోకి తీసుకెళ్లిన కుటుంబ భ్యులు
- వెంటవచ్చిన కెటిఆర్ తదిరులు
- కెసిఆర్ భద్రతను కుదించిన ప్రభుత్వం

హైదరాబాద్,డిసెంబర్15 : బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ యశోద ఆస్పత్రి నుంచి శుక్రవారం ఉదయం డిశ్చార్జ్ అయ్యా రు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన కేసీఆర్.. నేరుగా బంజారాహిల్స్ నంది నగర్‌లోని తన సొంతింటికి వెళ్లారు. ఆయనకు ఇంటివద్ద గుమ్మడికాయతో దిష్టితీసి ఇంట్లోకి తీసుకుని వెళ్లారు. కేసీఆర్ వెంట కేటీఆర్, హరీశ్‌రావు ఉన్నారు. హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీ కారణంగా కేసీఆర్ యశోద ఆస్పత్రిలో వారం రోజుల పాటు ఉన్నారు. చికిత్స అనంతరం కేసీఆర్ కోలుకోవడంతో.. వైద్యులు శుక్రవారం డిశ్చార్జ్ చేశారు. మరో నాలుగైదు వారాల పాటు కేసీఆర్ విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. 8వ తేదీన రాత్రి కేసీఆర్ తన వ్యవసాయ క్షేత్రంలో కాలు జారి కింద పడిన సంగతి తెలిసిందే. దీంతో కేసీఆర్‌ను కుటుంబ సభ్యులు సోమాజి గూడలోని యశోద ఆస్పత్రికి తరలించారు. 9వ తేదీన కేసీఆర్ హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీ నిర్వ హించారు. ఆ తర్వాత కేసీఆర్‌ను వాకర్ సాయంతో వైద్యులు నడిపిం చారు. తుంటి మార్పిడి విజయవంతం కావడం, మరుసటి రోజునే ఆయన వాకర్ సాయంతో నడవడం, ఆరోగ్యం కుదుటపడడంతో డిశ్చార్జి చేయాలని వైద్యులు నిర్ణయం తీసుకున్నారు. డిశ్చార్జి తర్వాత కేసీఆర్ హైదరాబాద్ నంది నగర్‌లోని తన పాత ఇంటికి వెళ్లారు. కేసీఆర్ డిశ్చార్జి అవుతారని తెలి సిన వెంటనే కుటుంబ సభ్యులు నందినగర్‌లోని పాత ఇంట్లో ఆయన ఉండడానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. వైద్య సేవల కోసం తరచూ ఆస్పత్రికి వెళ్లేందుకు ఇబ్బంది కలగకుండా దగ్గరగా ఉంటుందని.. నందినగర్‌లోని ఇంట్లోనే ఉండాలని కేసీఆర్ నిర్ణయించు కున్నారని సమాచారం. అయితే తనను పరామర్శించేందుకు ఎవరూ రావద్దని ఆస్పత్రిలో ఉండగానే కెసిఆర్ విజ్ఞప్తి చేశారు. ఇక ఆస్పత్రిలో ఉన్న కేసీ ఆర్‌ను రాజకీయ, సినీ ప్రముఖులు పరామర్శించిన సంగతి తెలిసిందే. ఇదిలావుంటే మాజీ సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ప్రభుత్వం భద్రతను కుదించింది. ఆయనకు వై కేటగిరి' భద్రతను ప్రభుత్వం కేటాయించిం ది. మాజీ మంత్రులకు 2ప్లస్ 2 భద్రతను పోలీస్ శాఖ కేటాయించింది. మాజీ ఎమ్మెల్యేలకు పూర్తిగా భద్రత తొల గించింది. వారికి కేటాయిం చిన గన్‌మెన్లను పోలీసు ఉన్నతాధికారులు వెనక్కి పిలిపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎవరెవరికి భద్రత అవసరమనే అంశంపై.. ఉన్నతాధికా రులతో సమీక్షించి అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు. ఇంటెలిజెన్స్ నివేదిక మేరకు గన్‌మెన్లను పోలీసు శాఖ కేటాయించనుంది.

రెండు జెసిబిలు, నాలుగు టిప్పర్లు, జప్తు చేసిన అధికారులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసుర్లబాద్ మండలంలోని రాములు గుట్ట తండాలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మనం తరలిస్తున్నారని సమాచారం మేరకు తాసిల్దార్ రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు చేసి నాలుగు టిప్పర్లు రెండు జెసిబి యంత్రాలను జప్తు చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీపీ రఘు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం లోని బీర్కూరు మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యా హ్న భోజనం అమలు తీరును ఎంపీపీ రఘు, పరి శీలించారు. ఈ సంద ర్భంగా మెనూ ప్రకారం వండక పోవడంపై సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు అన్నం ఉడకడం లేదని, తింటే కడుపు నొప్పి వస్తుందని ఫిర్యాదు చేయ డంతో పరిశీలనకు వచ్చినట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల నిర్లక్ష్యం మూలంగా అభాసపాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్పు రాకుంటే శాఖ పరమైన చర్యలు తప్పవని ఘాటుగా హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీవో భాను ప్రకాష్. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు. ఉపాధ్యాయ బృందం. సిబ్బంది, తదితరులు, ఉన్నారు.

కబ్జాలు లేని ఖమ్మం అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

ఖమ్మం కార్పొరేటర్ల సమావేశంలో మంత్రి తుమ్మల

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందడంలో ఖమ్మం కార్పొరేటర్లు చేసిన కృషి అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.తెలంగాణా సచివాలయంలో వ్యవసాయ మంత్రిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన తుమ్మల తన ఛాంబర్ లో ఖమ్మం కార్పొరేటర్లతో తొలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..కబ్జాలు లేని ఖమ్మం నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని చెప్పారు.ఖమ్మం నియోజకవర్గ ప్రజలు రికార్డు స్థాయి మెజార్టీ కట్టబెట్టడం తన బాధ్యత ను మరింతగా పెంచిందని అన్నారు. ఖమ్మంలో కార్పొరేషన్ లో కాంగ్రెస్ కార్పొరేటర్లకు అభివృద్ధి పనుల నిధులు కేటాయింపులో ఇప్పటి వరకు జరిగిన వివక్ష సరి దిద్దడానికి తక్షణం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఖమ్మం ప్రజల సమస్యల పరిష్కారం కోసం కార్పొరేటర్లు కాంగ్రెస్ కార్యకర్తలు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి పార్టీకి మంచి పేరు తేవాలని మంత్రి తుమ్మల సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ కాంగ్రెస్ జిల్లా నాయకులు నల్లమల వెంకటేశ్వర రావు, సాధు రమేష్ రెడ్డి, చోటే బాబా, నన్నక శ్రీనివాసరావు, తుపాకుల యలగొండ స్వామి, విజయ్ కుమార్ కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరి సైదుబాబు, లకవత్ సైదులు, చావ నారాయణరావు, మల్లి జగన్, ముక్తార్, నాగుల్ మీరా, దుద్దుకురి వెంకటేశ్వర్లు, మందడపు మనోహర్, పాకలపాటి శేషగిరి తో పాటు పట్టణ కాంగ్రెస్ సీనియర్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ల నిరసన ర్యాలీ

- తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

బీబీపేట మండల కేంద్రంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా గురువారం ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.అనంతరం స్థానిక బిబిపేట తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉ చితంగా బస్సు ప్రయాణం మంచిదే, ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్న సందర్భంగా ఆటోలు వెల వెల పోతున్నాయి. ఆటో డ్రైవర్ల యొక్క కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.ఆటోలకు ఈఎంఐలు కట్టలేక, ఇంట్లో కుటుంబానికి సరుకులు తేలేక,పిల్లల చదువులకు డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులకు గుర వుతున్నామన్నారు.ఇకనైనా ప్రభుత్వం వెంటనే బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లే మా ఆటో డ్రైవర్లకు ఏదైనా దారి చూపాలని సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

కొత్త పట్టా పాస్ బుక్ వచ్చిన రైతులు, రైతుబంధు కొరకు దరఖాస్తు చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కొత్తగా వ్యవసాయ భూమి పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు వెంటనే వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సంప్రదించి రైతు బంధు కొరకు దరఖాస్తు సమర్పించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. రైతుబంధు కొరకు నూతనంగా దరఖాస్తు సమ ర్పించుకునే రైతులు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ తో పాటు రైతు బీమా కొరకు నామిని ఆధార్ కార్డు జిరాక్స్, తో పాటుదానికి సంబంధించిన ఫామ్ నింపి ఇవ్వాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరముల కొరకు కార్యాలయం పనిచేసే వేళలో నేరుగా సంప్రదించాలని సూచించారు.

నేరేడ గ్రామానికి చెందిన శివాలయం పూజారి కన్నుమూత

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరేడ గ్రామానికి చెందిన శివాలయానికి చెందిన ప్రధాన అర్చకులు ఇంగువా విష్ణువర్ధన్ (పెద్ద అయ్యగారు) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు నేడు ఆయన స్వగ్రామమైన లచ్చగూడెం గ్రామంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. నేరేడ గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు ,పలువురు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు .కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

ఖమ్మం బస్సు డిపో అసిస్టెంట్ మేనేజర్‌కి వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ప్రారంభించిన మహి ళలకు ఉచిత బస్సు ప్రయా ణంను దృష్టిలో ఉంచు కొని మహిళా ప్రయా ణికులు ఇబ్బందులు పడ కుండా సీతంపేట, చిన్న మండవ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిం చాలని ఖమ్మం బస్సు డిపో అసి స్టెంట్ మేనేజర్ రామి శెట్టి రామయ్యకి వినతి పత్రం అంది స్తున్న సీతంపేట గ్రామ సర్పంచ్ నార పోగు కొండల రావు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేగ్గళం పాండురంగాచారి. ఈ సంద ర్భంగా ఖమ్మం బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్ తొందర్లోనే గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు.

పెండింగ్ ఫైళ్లు త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

కలెక్టరేట్‌లో పెండింగ్ ఫైళ్లు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదేశించారు. శుక్రవారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లతో పెండింగ్ ఫైళ్ల పరిష్కారం పై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టరేట్‌కు వచ్చే ప్రతి ఫైలును వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అత్యవసర ఫైళ్లపై అలసత్వం చూపకూడదని, ఆర్డీవో, తహసీల్దార్, సంబంధిత అధికారులను సంప్రదించి, వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ అవసరాలకు స్థల కేటాయింపు ఫైళ్లపై వేగంగా చర్యలు చేపట్టాలన్నారు. సఖి భవనం, మండల కేంద్రాల్లో సివిల్ సప్లయిస్ శాఖకు నిల్వ కొరకు ఎమ్మెల్యే పాయింట్స్, ఎస్సి స్టడీ సర్కిల్, ఫైర్ సర్వీస్ వారికి శిక్షణ కేంద్రం, సెంట్రల్ ట్యాక్స్ కార్యాలయం, సెంట్రల్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్ కు గోడౌన్ల నిర్మాణం తదితరాలకు స్థల సేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల, పిఓబీ ఎన్ఓసి లను పరిష్కరించాలని, ధరణి పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లోని డొంకల్లో ఆక్రమణలు తొలగించి, ఉపాధి హామీ ద్వారా రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సి, ఎస్టీ కమీషన్, ఎసిబి, క్రమశిక్షణ చర్యలకు సంబంధించి చర్యలు పెండింగులో ఉండకుండా చూడాలన్నారు. సూపరింటెండెంట్ లు, సెక్షన్ సహాయకులు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని, ఫైళ్ల పరిష్కారం త్వరితగతిన జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సెక్షన్ల వారిగా పెండింగ్ ఫైళ్లపై కలెక్టర్ సమీ క్షించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మీనన్, మదన్ గోపాల్, సత్యనారాయణ, ఇడిఎం దుర్గాప్రసాద్, ధరణి కోఆర్డినేటర్ శ్రీనివాస్, వివిధ సెక్షన్ ల సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

దివ్యాంగులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి బావయ్య అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు వివిధ క్రీడా పోటీల విజేతలకు శుక్రవారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి బావయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరులో ఏదో ఒక రకమైన విజ్ఞానం దాగి ఉంటుందని తెలిపారు. దివ్యాంగులు స్వయం ఉపాధి రంగాలు

ఏర్పాటు చేసుకొని మరో 10 మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. క్రీడా పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులను ప్రధానం చేశారు. దివ్యాంగుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. స్వయం ఉపాధి పథకాలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం రుణాలు ఇవ్వాలని పేర్కొన్నారు. అర్హత గల వారికి పరికరాలు ఇవ్వాలని సూచించారు. వివిధ రంగాల్లో రాణించిన దివ్యాంగులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా భవిత కేంద్రం సమన్వయకర్త శ్రీపతి, స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, ఐకెపి డీపీఎం రమేష్ బాబు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు బాల్ రెడ్డి, దుర్గ ప్రసాద్, పోచవ్వ, హరి సింగ్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 16-12-2023

విద్యా ప్రమాణాలు అందేలా ప్రత్యేక కార్యాచరణ

తొలిమెట్టు ద్వార ప్రతి విద్యార్థికి కనీస జూమ్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్

రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు. తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల అమలు పై శుక్రవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ పాఠశాల విద్యా సంచాలకులు శ్రీ దేవసేన, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి జూమ్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ, మన రాష్ట్రంలో ప్రాథమిక దశలో 75% మంది విద్యార్థులకు పూర్తి స్థాయి విద్యా ప్రమాణాలు ఉండటం లేదని తొలిమెట్టు కార్యక్రమాన్ని గత సంవత్సరం ప్రారంభించామని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం ద్వారా మొదటి సంవత్సరం మంచి ఫలితాలు వచ్చాయని, దీనిని కొనసాగిస్తూ మరింత మెరుగైన ఫలితాల సాధన దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా కనీస విద్యా ప్రమాణాలు అందే దిశగా మనమంతా సమిష్టిగా పనిచేయాలని అన్నారు.ప్రాథమిక స్థాయి పిల్లలకు అక్షరాలను గుర్తించడం, చిన్న చిన్న వ్యాసాలు చదవడం, బేసిక్ మాథ్స్ తదితర అంశాల పై పిల్లలను భాగస్వామ్యం చేస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన జరిగే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. జిల్లాలో ప్రాథమిక విద్యార్థుల విద్యా ప్రమాణాలు పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు పరిక్షించి యాప్ లో నమోదు చేయాలన్నారు. ప్రతిరోజు పిల్లలు చదివే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో ప్రత్యేకంగా రీడింగ్ పిరియడ్ ఉండాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా ఏర్పాటు చేసిన రీడింగ్ రూమ్, గ్రంథాలయాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుంచి 9వ తరగతి చదివే విద్యార్థుల కోసం ఉన్నతి కార్యక్రమాన్ని రూపొందించామని, వివిధ పాఠ్యాంశాలకు సంబంధించి సంపూర్ణంగా విద్యార్థులకు వివరించేందుకు ఉన్నతి కార్యక్రమం తోడ్పడుతుందని, దీనికోసం ప్రత్యేకంగా

విద్యార్థులకు వర్క్ బుక్ టీచర్లకు హ్యాండ్ బుక్కులు కేటాయించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2 వేల ఉన్నత పాఠశాలల్లో 8, 9, 10వ తరగతులలో డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభించామన్నారు. జనవరి మొదటి వారం నాటికి పూర్తిస్థాయిలో ప్రతి ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ లో ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ అసెంబ్లీ సాధారణ ఎన్నికల సందర్భంగా పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేసినట్లు, అట్టి వాటిని పెయింటింగ్, మరమ్మతులు, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేసి, చైల్డ్ ఫ్రెండ్లి గా తీర్చిదిద్దినట్లు తెలిపారు. నమోదులు లేక మూతబడిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీల్లో పిల్లలు ఎక్కువగా ఉన్నట్లు, వారి కోసం పాఠశాలల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. డిజిటల్ తరగతులను పూర్తి స్థాయిలో వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. తొలిమెట్టు కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు చేపట్టి, అమలును సమీక్షించినట్లు ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఆర్ఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటిలో నూతనంగా హాస్టల్స్ నిర్మించాలి

తే.యూ పి.డి.ఎస్.యూ ప్రధాన కార్యదర్శి జయంతి డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీలో గర్ల్స్ కోసం మరొక హాస్టల్, పి హెచ్డి స్కాలర్లకు హాస్టల్, సారంగపూర్ లో బి ఎడ్ కి హాస్టల్స్ నిర్మించాలని పి.డి.ఎస్.యూ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి జయంతి ప్రభుత్వాన్ని జయంతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో పి.డి.ఎస్.యూ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్ లో గర్ల్స్ కి ఒకే హాస్టల్ లో దాదాపు 500 మంది విద్యార్థినిలు ఉంటున్నారని, గర్ల్స్ కి ఓకె హాస్టల్ సరిపోవడం లేదని, ఒక్కో రూమ్ లో 8 నుంచి 10 మంది విద్యార్థునులు ఉండటంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. పరీక్షల సమయంలో వాటర్, బాత్రూమ్స్ సరిపోవడం లేదని తెలిపారు. అదేవిధంగా సారంగపూర్ లో హాస్టల్ వసతి లేనందున బి ఎడ్ సీట్ వచ్చినవారు క్యాన్సల్ చేసుకుంటున్నారని, బీఎడ్ లో అడ్మిషన్స్ ప్రతి సంవత్సరం తగ్గిపోతున్నాయని వారన్నారు. కావున సారంగపూర్ లో పి హెచ్ డి స్కాలర్స్ కి హాస్టల్ కట్టాలని, యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్ లో స్కాలర్స్ కి కూడా హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రిన్స్, దేవిక, యూనివర్సిటీ కమిటీ నాయకులు ఆకాష్, అక్షయ్, మోహిత్, హన్మాండ్లు, లహారి తదితరులు పాల్గొన్నారు.

సీఎంసీ,ఆర్.కె కళాశాలలను సందర్శించిన కలెక్టర్, సీపీ

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

డిచ్పల్లి మండల కేంద్రంలోని సీఎంసీ కళాశాల,బోధన్ పట్టణంలోని ఆర్.కె ఇంజనీరింగ్ కాలేజీ లను శుక్ర వారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమి షనర్ కల్మేశ్వర్ లు సంద ర్శించారు.సమీప భవిష్యత్తులో జరుగనున్న నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఉన్నతాధి కారులు అనువైన భవనాలను పరిశీలించడంలో నిమగ్నమయ్యారు.ఇప్పటికే గురువారం కలెక్టర్ బోధన్ లోని ఆర్.కె ఇంజనీరింగ్ కాలేజీని పరిశీలించిన విషయం విదితమే.తాజాగా శుక్రవారం పోలీస్ కమి షనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి లతో కలిసి మరోమారు ఈ కళాశాలను సందర్శిం చారు.ఓట్ల లెక్కింపు,ఈవీఎంలను భద్ర పరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ల కోసం ఈ కళాశాల భవనంలో నెలకొని ఉన్న వసతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్, వాటి గురించి సీపీ, అదనపు కలెక్టర్లతో చర్చించారు.అంతకుముందు డిచ్పల్లిలోని సీఎంసీ కళాశాలను సంద ర్శించారు.రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు,భద్రతాపరమైన అంశాలను పరిశీలించారు.నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజ కవర్గాలకు సంబంధించిన కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ ల కోసం అందుబాటులో ఉన్న అను వైన గదులను పరిశీలించారు.ఇదివరకు 2014 జమిలి ఎన్నికలు, 2019 పార్లమెంట్ ఎన్ని కల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సీఎంసీ కళాశాలలోనే నిర్వహించడం జరిగిందని, అధి కారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే సంవత్సరాల తరబడి నిరుపయోగంగా ఉన్నందున సీఎంసీ భవన సము దాయంలోని పలు గదులు నిర్వహణపరమైన లోపాలతో కూడుకుని ఉండడాన్ని గమ నించిన కలెక్టర్,వాటిని శుభ్రం చేయించి కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ లకు ఈ భవనం ఏమేరకు ఉపయోగ పడుతుందో అన్ని విధాలుగా పరిశీలన జరపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంటనిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, బోధన్ తహసీల్దార్ గంగాధర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, తదితరులు ఉన్నారు.

సీఎంసీ కళాశాలలను సందర్శించిన కలెక్టర్, సీ.పీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

డిచ్ప ల్లిలోని క్రిస్టి యన్ మెడికల్ కాలేజ్, బోధన్ పట్టణంలోని ఆర్.కె ఇంజనీరింగ్ కాలేజీలను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హను మంతు,పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ లు సంద ర్శించారు. సమీప భవిష్యత్తులో జరుగనున్న నిజామా బాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఉన్నతాధికారులు అనువైన భవనాలను పరిశీలించడంలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే కలెక్టర్ గురువారం బోధన్ లోని ఆర్.కె ఇంజనీరింగ్ కాలేజీని పరిశీలించిన విషయం విదితమే. తాజాగా శుక్రవారం పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్,అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డిలతో కలిసి శుక్రవారం మరోమారు ఈ కళాశాలను సందర్శించారు.ఓట్ల లెక్కింపు,ఈవీఎం లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ల కోసం ఈ కళాశాల భవనంలో నెలకొని ఉన్న వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్,వాటి గురించి సీ.పీ, అదనపు కలెక్టర్లతో చర్చించారు. అంతకుముందు డిచ్పల్లిలోని సీ.ఎం.సీ కళాశాలను సందర్శించారు.రవాణా,పార్కింగ్ సదుపాయాలతో పాటు,భద్రతాపరమైన అంశాలను పరిశీలించారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించిన కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ ల కోసం అందుబాటులో ఉన్న అను వైన గదులను పరిశీలించారు.ఇదివరకు 2014 జమిలి ఎన్నికలు, 2019 పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సీ.ఎం.సీ కళాశాలలోనే నిర్వహించడం జరిగిందని అధి కారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.అయితే సంవత్సరాల తరబడి నిరుపయోగంగా ఉన్నందున సీ.ఎం.సీ భవన సము దాయంలోని పలు గదులు నిర్వహణ పరమైన లోపాలతో కూడుకుని ఉండడాన్ని గమ నించిన కలెక్టర్, వాటిని శుభ్రం చేయించి కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ లకు ఈ భవనం ఏమేరకు ఉప యోగ పడుతుందో అన్ని విధాలుగా పరిశీలన జరపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, బోధన్ తహసీల్దార్ గంగాధర్, ఎన్నికల విభాగం పర్య వేక్షకుడు పవన్ తదితరులు ఉన్నారు.

స్మశాన వాటికలో క్షుద్రపూజలు..

మంత్రగానిపై తాండవాసుల దాడి.

బాధితుని పోలీస్ స్టేషన్ తరలిపుతో , పోలీసులపై దాడి.

ఎ ఎస్ ఐ కి గాయాలు. లాఠీచార్జ్.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.



మాక్లూర్ మండల పరిధి మానిక్ బాండార్ తాండా లో లాటిచార్జీ జరగడముతో, తాండాలో ఉద్రిక్తత సంఘటన నెలకొన్నది. మాక్లూర్ పోలీస్ స్టేషన్ ఎ ఎస్ ఐ గంగాధర్ తెలిపిన ప్రకారం పూర్తి వివరాలు ఇలాయున్నాయి. మానిక్ బండార్ తాండా స్మశాన వాటికలో అమ్రూద్ గ్రామానికి చెందిన లక్కపాటి అరవింద్, ఆర్మూర్ కు చెందిన కొందరికి ఆరోగ్యాము సరిగలేక పోవడముతో వీరికి స్మశానవాటికలో పూజలు చేస్తే బాగుపడుతారని, వారికి మానిక్ బండార్ స్మశాన వాటికలో,మేకను బలిచ్చి పశువు కుంకుమాలతో ముగ్గులువేసి, ముగ్గు ముందు బలిచ్చిన మేక తలకాయను ఉంచి పూజలు చేశారు. దీనినిగమనించిన తాండ వాసులు,అక్కడికి చేరుకొని లాక్కపాటి అరవింద్ ను, నీవు ఇలాంటి క్షుద్రపూజలు చేయ డమువలన మాఊరిలో నెలకు పదిమంది చొప్పున మరణిస్తున్నారని దాడిచేసి విపరీతంగా కొట్టారు. ఈ సమాచారం అందుకున్న మాక్లూర్ ఎ ఎస్ ఐ గంగాధర్,ఇద్దరు కానిస్టేబుల్ల తో సంఘటన స్థలానికి చేరుకొని బాధితుని పోలీస్ స్టేషన్ తరలించే సమ యములో, స్థానికులు వీడివల్లనే మాతాండాలో తాండవాసులు మరణిస్తున్నారని, వాన్ని విడిచి పెట్టేది లేదని,పోలిస్ జీపుకు ఎదురు తిరిగి పోలీస్ కారుపై రాళ్ళతో దాడి చేశారు. దీనితో ఎ ఎస్ ఐ గంగాధర్ కు జీపు అందాలు పగిలి గంటికి తలకు బలమైన గాయలయ్యాయి.దీనితో నిజామాబాద్ సి ఐ నరహరి వారిబలగాలతో తాండాకు చేరుకొన్నారు. తాండ వాసులకు ఎంత నచ్చచెప్పిన వినక పోలీసులపై దాడికి దిగటంతో లాటిచార్జీ జరిగిందని ఎ ఎస్ ఐ గంగాధర్ తెలిపారు. ఇదిలాయుండగా .స్థానికులు తెలిపి నప్రకారం,ఈ సమాచార మందుకున్న పోలీసులు రావడము తోనే తాండా వాసులపై, మహి ళలు, వృద్ధులు,పిల్లలు,అని చూడకుండా విచక్షణ రహితంగా లాటిలతో విరుచు కపడ్డారని తెలియ జేశారు. దీనితో నేడు సంఘటన స్థలానికి మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు, ఏసీపీ విజయ సారది, సి ఐ నరహరి చేరుకొని విచారణ జరిపి దోసులను తేల్చి కేసు నమోదు చేస్తామని అన్నారు.

మహిళల బాధను స్మృతీ ఇరానీ విస్మరించారు

వాస్తవిక సవాళ్ల పట్ల సానుభూతి చూపకపోవడం విస్తుగొల్పుతోంది

విధానాల రూపకల్పనకు, వాస్తవికతకు మధ్య అంతరాన్ని పూడ్చాల్సిన సమయం ఇది

మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవులపై కేంద్ర మంత్రి వైఖరిని తప్పుబట్టిన ఎమ్మెల్సీ కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

మహిళా ఉద్యోగులకు నెలసరి సమయంలో సెలవులు ఇవ్వాలన్న ప్రతిపాదనను కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి స్మృతీ ఇరానీ వ్యతిరేకించడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తప్పుబట్టారు. కేంద్ర మంత్రి వైఖరి నిరుత్సాహపరిచిందని, మహిళల బాధను కేంద్ర మంత్రి విస్మరించారని అసహనం వ్యక్తం చేశారు. నెలసరి సమయంలో మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వనవసరం లేదని కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ చేసిన వ్యాఖ్యలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ కవిత "ఎక్స్" లో పోస్ట్ చేశారు. రుతుక్రమ పోరాటాలను రాజ్యసభలో కేంద్ర మంత్రి కొట్టిపారేయడం విచారకరమని, మహిళల బాధలను స్మృతీ ఇరానీ విస్మరించడం దారుణమని పేర్కొన్నారు. "నెలసరి ఎంపిక కాదు... అది సహజమైన జీవ ప్రక్రియ అని, వేతనంతో కూడిన సెలవును తిరస్కరించడం అసంఖ్యాకమైన మహిళలు అనుభవిస్తున్న బాధను విస్మరించినట్లే అని అన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న వాస్తవిక సవాళ్ల పట్ల సానుభూతి చూపకపోవడం విస్తుగొల్పుతోందన్నారు. విధానాల రూపకల్పనకు, వాస్తవికతకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చాల్సిన సమయం ఇది అని ఎమ్మెల్సీ కవిత తెలియజేశారు.

జిల్లా స్థాయి సైక్లింగ్ ఎంపికలు పూర్తి

ఆరు రోజులపాటు కోచింగ్ క్యాంప్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా సైకిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైక్లింగ్ ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావు ఆధ్వర్యంలో కంఠేశ్వర్ లోని బైపాస్ రోడ్ లో ఏ ఎంపికలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు వంద మందికి పైగా సైక్లిస్టులు పాల్గొన్నారు. వీరిని ఆయా వయోపరిమితుల కేటగిరీలలో విభజించి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా సైక్లిస్టుల బృందం ఈనెల 16 నుంచి 21 వరకు జిల్లా సైకిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు ప్రధాన కార్యదర్శి విజయ్ కాంత్ రావు తెలిపారు. శిక్షణ శిబిరం అనంతరం ఈనెల 22 నుంచి 24 వరకు సిద్దిపేట జిల్లాలో జరగనున్న తెలంగాణ 8వ రాష్ట్ర స్థాయి రోడ్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు పంపుతామన్నారు. ఎంపికలలో అసోసియేషన్ బాధ్యతలు, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం ప్రణాళికాబద్ధంగా కృషి

రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ కలెక్టరేట్

ప్రభుత్వ బడులలో మెరుగైన ఫలితాల సాధన కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ నిర్ణీత లక్ష్యాలను సాధించాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ సూచించారు. పాఠశాల విద్యా శాఖ కమి షనర్ దేవసేనతో కలిసి శుక్రవారం ఆమె ఆయా జిల్లాల కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. వివిధ జిల్లాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో నెలకొని ఉన్న సమస్యలు, వాటి నిర్వహణ తీరుతెన్నుల గురించి ఆరా తీశారు. అక్షరాస్యత శాతం గణనీయంగా మెరుగుపడేలా బలమైన పునాది వేయడం, ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితం పట్ల ఆసక్తిని పెంపొందించేలా నాణ్యమైన విద్యను బోధించడం, విద్యాభివృద్ధిలో ప్రజాప్రతినిధులను, విద్యార్థులు తల్లిదండ్రులను భాగస్వాములు చేయాల్సిన ఆవశ్యకత గురించి విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ సమీక్షలో నొక్కి చెప్పారు. వెనుకబడిఉన్న అంశాలను ప్రస్తావిస్తూ, వాటి మెరుగుదలకు చేపట్టాల్సిన చర్యలు, అనుసరించాల్సిన పద్ధతులపై మార్గనిర్దేశం చేశారు. ముఖ్యంగా విద్యార్థులను ఆకట్టుకునే రీతిలో, వారు సులభంగా ఆకళింపు చేసుకునే విధంగా పాఠ్యముశాలను బోధించేలా చూడాలని, బడుల నిర్వహణ తీరుతెన్నులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, అప్పుడే విద్యా శాఖ ఆశించిన స్థాయిలో అభివృద్ధి సాధించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. బడులలో అన్నిరకాల మౌలిక సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, ఈ దిశగా ప్రభుత్వం సైతం కృషి చేస్తోందన్నారు. 8, 9,10 తరగతుల విద్యార్థులకు డిజిటల్ క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జూమ్ మీటింగ్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, జిల్లా విద్యా శాఖ అధికారి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 15-12-2023

ప్రగతిశీల యువజన సంఘం పిలుపు

మోడీ ప్రభుత్వ ఫాసిస్ట్ విధానాలపై యువత ఉద్యమించాలి

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హిందుత్వ ముసుగులో దేశంలో రెండవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలను శరవేగంగా అమలు చేస్తున్నదని, ఈ విధానాలపై బాధ్యత కలిగిన యువత ఉద్యమించాలని ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ సమావేశం నీలం రామచంద్రయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టి.ఆర్.ఎస్ నేటి బి.ఆర్.ఎస్ 10 సంవత్సరాలు రాష్ట్రాన్నీ పాలించి అన్ని రంగాలను దివాళా తీయించిందని, ఫలితంగా ప్రజలు అనువ్యంగా బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాలతో అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అవినీతికి, అక్రమాలకు చోటు లేకుండా పారదర్శకంగా పరిపాలన చేయాలని ప్రభుత్వానికి సూచన చేశారు. లేనిపక్షంలో నేడు బి.ఆర్.ఎస్ రేపు కాంగ్రెస్ గానే మిగులుతుందని అన్నారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ చర్యలతో ప్రజాస్వామిక, దళిత, బహుజన, మైనార్టీ లపై నిర్బంధాన్ని తీవ్రతరం చేసిందని అన్నారు. ఇతర మతాన్ని ద్వేషించడమే దేశభక్తి అనే విధంగా బీజేపీ విస్తృతంగా ప్రచారం చేస్తుందని అన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఆస్తులను, వనరులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూనే, సాధారణ మధ్య తరగతి ప్రజలపై మోయలేని పన్నుల భారాన్ని మోపిందని దుయ్యబట్టారు. విద్యాలయాలే కేంద్రంగా మతప్రచారాన్ని చేస్తుందని అన్నారు. విద్యార్థి, యువత లేత మేదళ్లపై విషబీజాలను నాటి విద్వేషాలను రెచ్చగొడుతుందని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే చట్టాలను ఆర్.ఎస్.ఎస్ కు అనుకూలంగా మార్చుతున్నారని అన్నారు. ఆర్.ఎస్.ఎస్ రహస్య ఏజండాను బహిరంగంగానే అమలు చేస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తేవడానికి శతవిధాల ప్రయత్నం చేస్తుందని ఈ విధానాలను యువతరం తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పాలని, లేని పక్షంలో ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడ కోల్పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనమాల సత్యం, శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బండమీది నరసయ్య, సహాయ కార్యదర్శి సాయినాథ్, నాయకులు భాస్కర్, దాసు, సాయులు, రాజు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబును కలిసిన జిల్లా టిఎన్జీవోస్

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును నిజామాబాద్ జిల్లా టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. టీఎన్జీవో కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ అధ్యక్షతన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును నూతన సచివాలయం లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి టీఎన్జీవోస్ తరపున ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఉద్యోగుల సమస్యలపై చర్చించగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు కిషన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్,జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో కేంద్ర సంఘ సహాధ్యక్షు కస్తూరి వెంకటేశ్వర్లు, టీఎన్జీవో కేంద్ర కోశాధికారి రామినేని శ్రీనివాస్, కేంద్ర బాధ్యులు కొండల్ రెడ్డి, ఎం. సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్య అవగాహన శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని మర్కల్ స్టేజి వద్ద గల సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల యందు మానసిక ఆరోగ్య అవగాహన శిబిరంలో భాగంగా కామారెడ్డి జిల్లా ఆసుపత్రి నుండి డాక్టర్ రమణ ఎండి సైకియాట్రీ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య అవగాహన శిబిరం నిర్వహించారు.ఈ కార్యమానికి మానసిక వైద్య నిపుణులు డా.జి.రమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల నుద్దేశించి మానసిక సమస్యల పై అవగాహన కల్పించారు. రోజు వారీ దినచర్య,పరీక్షా ప్రణాళిక నుగుణంగా చదువుకోవటం లో మార్పులు, పరీక్షా సమయంలో ఒత్తిడి కి గురికావడం, పరీక్షల్లో ఫెయిల్ అయ్యినప్పుడు ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలు అధిగమించాల్సిన తీరు, ఒంటరితనం లేకుండా ఉండటానికి, భ్రమల్లో గడపకుండా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు ఊహించుకోవడం లాంటి విషయాలపై కూలం కుషంగా గా వివరించారు.ఈ కార్యక్రమం లో కళాశాల హెల్త్ సూపర్విజర్ డాక్టర్ హరిణి, వైస్ ప్రిన్సిపాల్ వి. రేణుక ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి సి. అనిత, అధ్యాపకులు మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు

నియామకాల లేఖను సిఫార్సు చేయడంలో అధికారుల జాప్యం

కోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తున్న ఈ అధికారులపై చర్యలు తీసుకోవాలి

ముంపు బాధితుల నియామకాలు చేపట్టి న్యాయం చేయండి

ఎస్సారెస్పీ ముంపు గ్రామాల బాధితుల సంఘం అధ్యక్షుడు నాగభూషణం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గత 14 సంవత్సరాలుగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ముంపు బాధితుల నియామకాల సంబంధించి లేఖను కలెక్టర్ కు సిఫారసు చేయడంలో సంబంధిత ఇరిగేషన్ అధికారులు జాప్యం చేస్తున్నారని ఎస్సారెస్పీ ముంపు గ్రామాల బాధితుల సంఘం అధ్యక్షుడు ఆల్గోట్ నాగభూషణం ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి కలెక్టర్ హయాంలో ఈ ముంపు గ్రామాల బాధితులకు నియామకాలు చేపట్టారని, ఇందులో మరో ఐదుగురికి సంబంధించి సుప్రీంకోర్టు 266 జీవో ప్రకారం వీరిని ఉద్యోగాలకు నియమించాలని తీర్పునిచ్చిందని నాగభూషణం తెలిపారు. అయితే గత ప్రభుత్వాలు సైతం తమను పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తాజాగా ఎస్ ఆర్ ఎస్ పి చీఫ్ ఇంజనీర్ జగిత్యాల్ దరుర్ క్యాంపునకు చెందిన సుధాకర్ రెడ్డికి వినతితోపాటు ఆధారాలు సమర్పించినప్పటికీ పెడచెవిన పెడుతున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా ఇతర అధికారులు శ్రీనివాస్, రమణ, రమేష్ వీరు సైతం తమ సమస్యను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. దీంతో బాల్కొండ పోలీస్ స్టేషన్ లో వీరిపై ఫిర్యాదు చేయగా సంబంధిత ఎస్సై ఆ అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారన్నారు. అయిన ప్పటికీ ఆ అధి కారులు ఇంతవరకు స్పందించక పోవడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. న్యాయపరంగా కోర్టు తీర్పును అనుసరిస్తూ జీవో నెంబర్ 266 ప్రకారం తమ నియామకాలకు సంబంధించిన లేఖను జిల్లా కలెక్టర్ కు సిఫార్సు చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

స్వతంత్ర సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్తా, పిట్లం

శుక్రవారం నాడు మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 73 వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు భారత దేశానికి ఐక్యం చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు ఆయన చేసిన సేవలు దేశానికి మరువ లేనియని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జమేగి హన్మండ్లు, జిపి ఫోర్ లీడర్ బొడ్ల బాల రాజు, టౌన్ ప్రెసిడెంట్ శివ, సొసైటీ డైరెక్టర్ డాకురి వెంకట్ రెడ్డి, వార్డ్ నెంబర్ కొండ ప్రభాకర్, దయానంద్ సార్, యూత్ నాయకుడు నాగరాజు,ఎరుకల ప్రవీణ్,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

ఆర్డీవో ఆదేశించినా ఇసుక డంపులు సీజ్ చేయకపోతే ఎలా..?

బీర్కూర్ తాసిల్దార్ను నిలదీసిన టిపిసిసి సభ్యుడు కాసుల బాలరాజ్....

టైమ్స్ ఆఫ్ వార్త ఱ బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మంజీరా నది నుండి ఇసుక వెలికి తీసి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది అక్రమార్కులు ఇసుక తరలించుకుపోతుంటే రెవెన్యూ యంత్రాంగం చోద్యం చూస్తోందని టీపీసీసీ సభ్యుడు కాసుల బాలరాజ్ విమర్శించారు. బీర్కూరు గ్రామ శివారులోని మంజీరా పరివాహక ప్రాంతంలో ఇసుక కుప్పలను సీజ్ చేయాలని రెండు నెలల క్రితం బాన్సువాడ ఆర్డిఓ భుజంగరావుకు కలిసి ఫిర్యాదు చేయగా, పూర్తి విచారణ చేపట్టి ఇసుక డంపులను సీజ్ చేస్తామని ఆర్డీవో లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారు. ఈ మేరకు టీపీసీసీ సభ్యుడు కాసుల బాలరాజ్ శుక్రవారం బీర్కూర్ తహసిల్దార్ జనార్దన్ ను కలిశారు. రెండు నెలల క్రితం ఇసుక డంపులను సీజ్ చేయాలని ఆర్డీవో ఆదేశించిన ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. మంజీరా పరివాహక ప్రాంతంలో ఎలాంటి అనుమతి లేకుండా మిక్సింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినప్పటికీ, మిక్సింగ్ ప్లాంట్ ను కూడా సీజ్ చేయలేదని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మిక్సింగ్ ప్లాంట్ నుండి కాంక్రీట్ మిశ్రమం బాన్సువాడ నియోజకవర్గం తో పాటు బోధన్ నియోజకవర్గానికి తరలి వెళ్తుంటే రెవెన్యూ శాఖ ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆర్డీవో ఆదేశాలను కూడా పట్టించుకోకపోతే ఎలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ ఇసుక రవాణా పై రెవెన్యూ అధికారులు స్పందించకపోతే సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. మంజీరా ఇసుక దోపిడి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే ప్రశ్నించారని తెలిపారు. టిఆర్ఎస్ నాయకులు ఇసుక దోపిడీకి పాల్పడుతుంటే రెవెన్యూ శాఖ ఏం చేస్తుందని ప్రశ్నించారు. బీర్కూర్ తాసిల్దార్ కు ఆర్డిఓ ఇచ్చిన లేఖను అందజేసి వెంటనే ఇసుక డంపులతోపాటు మిక్సింగ్ ప్లాంట్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ , జమాల్ సర్వర్, సోహెల్, బోయిన గంగాధర్,తదితరులున్నారు.

కెసిఆర్ ను పరామర్శించిన పి.ఎస్.ఆర్, పి.బి.ఆర్

టైమ్స్ ఆఫ్ వార్త ఱ- బాన్సువాడ:

గత కొన్ని రోజుల క్రితం హైదరాబాదులోని యశోద ఆసు పత్రిలో తుంటి ఎముక శస్త్ర చికిత్స చేయించుకున్న మాజీ ముఖ్య మంత్రి కల్వ కుంట్ల చంద్ర శేఖర రావును తుంటి ఎముక ఆపరేషన్ అనంతరం యశోద ఆసు పత్రిలో వైద్యుల పర్య వేక్షణలో ఉన్నారు. ఈ నేపథ్యంలో గురు వారం రాత్రి మాజీ శాసన సభాపతి, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి.ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డిలు కెసిఆర్ ను ఆసుపత్రిలో పరామర్శించి ఆరోగ్య క్షేమ సమాచారాన్ని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని భగవంతుని వేడుకున్నారు.

డబుల్ బెడ్ రూంఇండ్ల నిర్మాణంలో నాణ్యత ఎక్కడ?

డబుల్ బెడ్రూం ఇండ్ల సామాగ్రి ఎత్తుకెళ్తున్న దొంగను పట్టుకొన్న కాంగ్రెస్ నాయకులు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం నాసిరకంగా నిర్మించడమే కాకుండా, వాటిని పేదలకు పంపిణీ చేయకపోగా ఆఇండ్లలో ఉన్న సామాగ్రిని బిఆరెస్ నేతల ప్రోత్సాహంతో దొంగలు ఎత్తుకెళ్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆరెస్ ప్రజాప్రతినిధులు,నేతలే కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి చేసిన పనుల్లో నాణ్యత కొట్టొచ్చేటట్లు కనబడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎడపల్లి మండలంలోని ధర్మారం గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ లోపాలపై కాంగ్రెస్ నేతలు పోస్టుమార్టం నిర్వహించారు. ఇండ్ల నిర్మాణం చేపట్టిన స్థలలోకి వెళ్లిన కాంగ్రెస్ నేతలు గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కాంట్రాక్టర్ల వైపల్యాలను ఎత్తి చూపారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు ఈరంటీ లింగం, ధర్మారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుండు నర్సయ్యలు మాట్లాడుతూ... గత ప్రభుత్వం 30డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టి ఇప్పటికి వాటి పనులు పూర్తి కాలేదన్నారు. అంతే కాకుండా ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల గోడలు కూలుతున్నాయని, వర్షాలకు ప్లాస్టరింగ్ ఊడి పోతుందని దీనికి కారణం బిఆరెస్ నాయకుల ధన దాహమే అని అన్నారు. దశబ్దాల కాలం నిలవాల్సిన నిర్మాణాలు పనులు పూర్తికా కుండానే కూలుతున్నాయని, సెప్టిక్ ట్యాంకులు సైతం కూలిపోయాయన్నారు. బిఆరెస్ పార్టీ ఓటమి పాలవడం జీర్ణించుకోలేని మండల నాయకులు డబుల్బెడ్ రూంఇండ్ల పై అమర్చిన నీటి ట్యాంకులు, కిటికీలు, నీటిపైపులు ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, పేదలకు పంపిణీ చేయకపోవడం వల్ల డబుల్ బెడ్ రూం ఇండ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని అన్నారు. గురువారం ఓ వ్యక్తి ఇలాంటి ఘటనకు పాల్పడుతూ ఉంటే స్థానిక కాంగ్రెస్ నాయకులు పట్టుకొని పోలీసులకు అప్పగించామని అన్నారు.చోరీ కి పాల్పడిన వ్యక్తిని విచారణ చేయగా బిఆరెస్ పార్టీకి చెందిన మండల స్థాయి నాయకుడి ప్రోత్సాహం వల్లే తాను చోరికి పాల్పడినట్లు తెలిపారని అన్నారు.ఇకనైనా బిఆరెస్ నాయకులు తమ కుళ్ళు బుద్ధిని మార్చుకోవాలని హెచ్చరించారు.ఐదెండ్ల కింద నిర్మాణాలు ప్రారంభించి నేటికీ పేదలకు పంపిణీ చేయక పోవడం హాస్యాస్పదమని అన్నారు.సదరు కాంట్రాక్టర్ అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేసి వెంటనే స్థానిక తహసీ ల్దార్కు గానీ హౌసింగ్ అధికారులకు గానీ అప్పగించాలని, అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని వారు కోరారు. ఇక నుండి గతపాలకుల హయాంలో మండలంలో జరిగిన అభివృద్ధి పనులపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించి అక్రమార్కుల అక్రమాలను వెలుగులోకి తీసుకు వస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుండు లక్ష్మి, మాజీ సర్పంచ్ మల్లెపూల సావిత్రి, బూత్ కమిటీ అధ్యక్షులు గణేష్ గౌడ్,చందూర్ అశోక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు,సుండు యాదగిరి, మల్లెపూల రాజేశ్వర్ గౌడ్ గ్రామ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు నర్సయ్య,పూన భూమయ్య తదితరులు ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 15-12-2023
5

క్రీడాస్ఫూర్తిని చాటాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

క్రీడాస్ఫూర్తిని చాటాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ స్థానిక సెయింట్ జోసెఫ్ హైస్కూల్ లో 18వ సిఎస్ఏ గుంటూరు ప్రావిన్స్ క్రీడా పోటీలను పతాకావిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ఒక్కరిదే విజయమని, అయిన ప్రతి ఒక్కరూ గెలవాలని పట్టుదలతో ఆడుతారని అన్నారు. క్రీడలతో శారీరక ధృఢత్వం తో పాటు మానసిక ధృఢత్వం కలుగుతుందన్నారు. క్రీడలతో సఖ్యత పెరుగుతుందని, టీమ్ స్పిరిట్ అలవడుతుందన్నన్నారు. క్రీడల్లో పాల్గొంటున్న బాల బాలికలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు బాల, బాలికలచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా

క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, సిఎస్ఏ, హైదరాబాద్ సీనియర్ జనరల్ రెవ. వట్టి జపమాల, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ భారతి రాణి, రెవ. ఫాదర్ లాజర్, టి. జువిత, ఎస్. ఉషారాణి, డా. షౌరులు ఉడువల, కె. మరియ సుందరి, ఎన్. నక్షత్ర తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ భీమా చెక్కును అందజేసిన మున్సిపల్ చైర్మన్

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

పోస్టల్ ద్వారా తీసుకొన్న బీమా ద్వారా బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని, ప్రతీ ఒక్కరూ భీమా చేయించుకోవాలని బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి కోరారు. బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ కు చెందిన సుభాని ప్రమాదవశాత్తు కుక్కకాటుతో మరణించగా సుభాని కుటుంబ సభ్యులకు పోస్టల్ ద్వారా బీమా మొత్తం 10లక్షల చెక్కును మున్సిపల్ ఛైర్మెన్ తూము పద్మా శరత్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... మృతుడు సుభాని గతంలో 555రూపాయలతో పోస్టల్ భీమాను తీసుకోవడం జరిగిందని, సుభాని ప్రమాదవాశాత్తు మరణించడంతో శుక్రవారం ఆయన కుటంబ సభ్యులకు చెక్కును అందజేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, పిట్ల సత్యం, ఇమ్రాన్, శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ డీఈ శివానంద్, ఏఈ శ్రీనివాస్, పోస్టల్ ఇన్స్పెక్టర్ వేణు, సీజీఎం భాస్కర్ నాయక్, బ్రాంచ్ మేనేజర్ మధు మోహన్, బీపీఎం ప్రసన్న, లక్ష్మి, తదితరులు ఉన్నారు.

ఏర్పాట్లు, పూజా కార్యక్రమాలు పూర్తి

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు రానున్న ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా త్వరలో తన క్యాంపు కార్యాలయానికి రానున్నారు. గత 2014 సంవత్సరంలో, 2018లో సైతం రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బిగాల గణేష్ గుప్తా తాజాగా జరిగిన ఎన్నికల్లో ఓడిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధన్పాల్ సూర్యనారాయణ గొప్ప భారీ మెజారిటీతో గెలుపొందారు. తాజాగా జరిగిన శాసనసభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయానికి రానున్నట్లు ఇటీవల జరిగిన ఓ మీడియా సమావేశంలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భారత రాష్ట్ర సమితి పార్టీ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సైతం అన్ని హంగులతో నిర్మించారు. అయితే నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని అప్పటి ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 2018 ఆగస్టు 1న లాంచనంగా ప్రారంభోత్సవం చేశారు. ఇప్పటినుంచి ఈ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేగా వ్యవహరించిన బీగాల గణేష్ గుప్తా ఓటమి చెందడంతో ఈ క్యాంపు కార్యాలయం లోకి ధన్పాల్ సూర్యనారాయణ గుప్త త్వరలో రానున్నారు. ఇదివరకు గులాబీ పార్టీ హయాంలో ఉన్న ఈ క్యాంప్ కార్యాలయం ఇకనుంచి కాషాయం పార్టీ మయం కానుంది. దీనికి సంబంధించి అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త కటౌట్లు, ఫ్లెక్సీలు, ప్రచార రథం అన్నింటిని అలంకరించేశారు. అంతేకాకుండా క్యాంప్ కార్యాలయం లోపలి భాగంలో సైతం పూజలు నిర్వహించి అన్ని విభాగాల తో కార్యకలాపాలు కొనసాగించేందుకు అంత సిద్ధం చేసుకున్నారు.

ఓవరాక్షన్ చేస్తున్న కండక్టర్

- తల్లి వెంట ఉన్న ఆడ పిల్లలకు ఆధార్ కార్డు అడుగుతున్న కండక్టర్

- ఇంటి వద్ద మర్చి పోయానన్న మహిళ

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకాన్ని కొందరు కండక్టర్లు ఓవరాక్షన్ చేస్తూ ప్రభుత్వ విలువలను దిగదారుస్తున్నారు. ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు సైతం ఆధార్ కార్డు అడుగుతున్నారంటే ఆర్టీసీ కండక్టర్ ఓవరాక్షన్ ఎంత మాత్రం ఉందో ఇట్టే తెలిసి పోతుంది. తల్లితో పాటు వస్తున్న ఆడపిల్లల ఆధార్ కార్డులు ఏవి అంటూ తమ ఇష్టం వచ్చినట్టు మాట్లాడాడని ఆ మహిళ ఆరోపించారు. గాంధారి నుండి కామారెడ్డి వస్తున్న బస్సులో వస్తున్న మహిళ తన 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు స్వతహాగా ప్రయాణం చేస్తారని, మహాలక్ష్మి పథకం లేనప్పుడే వారికి టికెట్ లేదు. ఇప్పుడు ఏ విధంగా టికెట్ కొడతారని పలువురు ఆశ్చర్యపోతున్నారు. చిన్న విషయం కూడా ఆ కండక్టర్ కు అర్థం కాకపోవడం విశేషం. అతడు కండక్టర్ గా ఎలా కొనసాగుతున్నాడో ఎవరికి అర్థం కావడం లేదనీ పలువురు విమర్శిస్తున్నారు.

సమయపాలన పాటించని వార్డెన్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

యుఎస్ఎఫ్ఐ కార్యదర్శి సంజయ్ తల్లారే డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

ఉమ్మడి నిజామాబాదు జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్లలో వార్డెన్లు సమయపాలన పాటించడం లేదని అలాంటి వారిని గుర్తించి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ ఉమ్మడి జిల్లా కార్యదర్శిలు మంగేష్, సంజయ్ తలారే లు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం బోధన్ పట్టణంలోని స్థానిక డిప్యూటీ డిఈఓ కార్యాలయం లో యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా యుఎస్ఎఫ్ఐ ఉమ్మడి జిల్లా కార్యదర్శిలు మంగేష్, సంజయ్ తలారే లు మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ వసతి గృహాల్లో హాస్టల్ వార్డెన్లు ఎవరు కూడా సమయపాలన పాటించడం లేదని వారు మండి పడ్డారు. అదేవిధంగా విద్యార్థులకు సరైన భోజనం అందించకుండా తమ ఇష్టారాజ్యంగా ఉన్నటువంటి పాత ఇనుప సామాన్లు, బాత్రూం డోర్స్ అమ్ముకోవడం జరుగుతుందని, విద్యార్థులకు ఇవ్వాల్సిన మెనూ ప్రకారం భోజనం ఇవ్వకుండా వారానికి రావాల్సిన గుడ్లు సరిగా పెట్టకుండా, నాణ్యతలేని చికెన్ పెట్టడం జరుగుతుందని అన్నారు. ఇట్టి విషయాన్ని ఫోన్ ద్వారా సంబంధిత డివిజన్ అధికారులకు తెలియజేయగా రాతపూర్వకంగా పిర్యాదుచేస్తే తాము చర్యలు తీసుకుంటామని చెప్పడం విడ్డురంగా ఉందని అన్నారు. అంతేకాకుండా కొంతమంది డివిజన్ అధికారులు పలువురు వార్డెన్ల తోటి కుమ్మక్కై తప్పిదాలు చేసినప్పటికీ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అధికారులు సైతం కింది స్థాయిలో పనిచేయకుండా ఒక్క హాస్టల్ ని కూడా విజిట్ చేయకుండా వారి కార్యాలయాలకే పరిమితం అవుతున్నారని వారు మండిపడ్డారు. అదేవిధంగా ఇప్పటికే తెరాస ప్రభుత్వం ఉన్నప్పుడు ఏడు నెలల మెస్ బిల్లు అందలేదని దాని వెంటనే ఇప్పుడు న్నటువంటి అధికార ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు.

సత్వర న్యాయం కోసం పారా లీగర్ వాలంటీర్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

సత్వర న్యాయం కోసం పారా లీగల్ వాలంటీర్లు పనిచేస్తారని రంగారెడ్డి జిల్లా కోర్టు పారాలిగల్ వాలంటీర్ గుంత మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా గుంత మురళీమోహన్ మాట్లాడుతూ పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకి న్యాయస్థానానికి మధ్య వారధిగా ఉంటారని తెలిపారు. ఈ వ్యవస్థ వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు ఉచిత న్యాయం లభిస్తుందని అన్నారు. రాజీ పడదగ్గ ఎన్నో కేసుల విషయంలో పారా లీగల్ వాలంటీర్ సేవలు ఉపయోగపడతాయని ఇందుకు ఎలాంటి రుసుము చెల్లించ వలసిన అవసరం లేదని తెలిపారు. సామాన్యులు ఎవరైనా తమ సమస్యలపై ఎప్పుడైనా తనని సంప్రదించవచ్చని తెలిపారు. సమస్యలను న్యాయ స్థానం దృష్టికి తీసుకువెళ్లడంలో ఎల్లవేళలో ప్రజలకు అండు బాటులో ఉంటానని తెలిపారు. రంగారెడ్డి జిల్లా కోర్టుకు సంబంధించి పారా లీగల్ వాలంటీర్ గా అవకాశం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా కు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయ స్థానానికి తమ సమస్యలను తెలుసు కోవాలను కునేవారు 81848 48498 నెంబర్ ద్వారా తనను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 30వ తేదీన 5వ శనివారం

నిర్వహించే మెగా లోక్ అదాలత్ ను ప్రజలందరూ ఉపయోగించుకుని పెండింగ్లో ఉన్న తమ కేసులను రాజీమార్గం ద్వారా సాధించుకోవచ్చని దానివల్ల ఇరు వర్గాలు గెలిచినట్టు అవుతోందని అన్నారు.

ఉచిత ప్రయాణంతో

రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్ల జీవితాలు

- ఆటో డ్రైవర్లకు జీవన భృతి అందించాలి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కారణంగా ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంను మేము స్వాగతిస్తున్నామని, మా ఆటో డ్రైవర్ల జీవితాల పరిస్థితి మాత్రం రోడ్డున పడ్డాయని, దయచేసి తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఆటో యూనియన్ వాళ్లకు కూడా జీవన భృతి కింద నెలకు 15 వేల నుండి 20 వరకు ఇవ్వాలని

తెలిపారు. బస్సులలో ఉచిత ప్రయాణం అనగానే ఆటోలలో ఎవరు ఎక్కడం లేదని, ఒక ఆటో నడిపితే రోజంతా వంద, రెండు వందల రూపాయలు మాత్రమే వస్తున్నాయన్నారు. అవి కూడా ఆటోలో డీజిల్ పోయడం జరుగుతుందన్నారు. బస్సులో ఉచిత ప్రయాణం లేనప్పుడు రోజుకు 500 నుండి 1000 రూపాయలు సంపాదించుకునే వారిమని దయచేసి మాకు కూడా పిల్లలు ఉన్నారని, ఫైనాన్స్ ల ద్వారా ఆటోలు తీసుకోవడం జరిగిందని, వెంటనే నెలకు 20 వేల రూపాయలు ఆటో డ్రైవర్లకు జీవన భృతి ఇప్పించాలని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆల్విన్ కాలనీలో ఘనంగా సెమి క్రిస్టమస్ వేడుకలు

శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు, ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గోదాకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన క్రిస్టమస్ వేడుకల సందర్భంగా జరిగిన సెమి క్రిస్టమస్ వేడుకలలో ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు తో కలిసి క్రిస్టమస్ కేక్ కట్ చేసి, క్రిస్టియన్ సోదరి సోదరమణులకు ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ జరిగిన సెమి క్రిస్టమస్ వేడుకలలో పాల్గొనడం జరిగినది అని, చాలా సంతోషకరమైన రోజు అని ,ఆ దేవుడి కృప వలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండలని. క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించుకోవలని, ప్రతి ఒక్కరు సంతోషం గా పండుగను జరుపుకోవాలని ఎంతో పవిత్రంగా భావించే క్రిస్మస్ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని, క్రిస్టమస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ సోదర సోదరిమణులకు ముందస్తు కిస్టమస్ శుభకాంక్షలు తెలియచేస్తునని ,అర్హులైన ప్రతి పేద వారికీ అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సమ్మా ండ్డి, ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అనిల్ రెడ్డి, పాస్టర్లు క్రిస్టియన్ సోదర సోదరి మణులు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 15-12-2023

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:
టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్,మాజీ పార్లమెంటు సభ్యులు మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎల్.బి.నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ గుర్రం శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో సుధీర్ ఫౌండేషన్ లో శుక్రవారం విద్యార్థులకు నిత్యావసర సరుకులతో పాటుగా పండ్లు పంపిణి చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్.టి.సెల్ ప్రెసిడెంట్ ధనావత్ శ్రీనివాస్ నాయక్, కళ్యాణ్, చిన్న, సొంతోష్, వెంకటేష్, హన్మంతు, గోపి, బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత సంరక్షణ కిట్లు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:
మాన్సూరాబాద్ డివిజన్ శ్రీ రామ్ నగర్ కాలనీ కార్పొరేటర్ కార్యాలయం నందు జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత సంరక్షణ పరికరాల కిట్లను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పారిశుధ్య సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా మన ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచే విషయంలో ప్రధాన భూమికను పారిశుధ్య కార్మికులు పోషిస్తారని వారి ఆరోగ్య పరిరక్షణనే ధ్యేయంగా ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాల కిట్లను పంపిణీ చేయడం సంతోషం వ్యక్తం చేశారు. డివిజన్లో పారిశుధ్య కార్మికులు తమ విధులను నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించకూడదని మీకు ఏ సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జవాన్ శ్రీనివాస్ రావు మరియు నాయకులు పాతూరి శ్రీధర్ గౌడ్, మునగాల హరీష్ రెడ్డి, సొరాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జె ఎన్ టి యూ యూనివర్సిటీ మహిళా బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక

అభినందనలు తెలియజేసిన ఫిజికల్ డైరెక్ట్ ర్ డాక్టర్ నల్లగొండ అశోక్....

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి
జె ఎన్ టి యూ యూనివర్సిటీ లో సౌత్ జోన్ మహిళలు బ్యాడ్మింటన్ టీమ్ ఎంపిక నిర్వహించడం జరిగింది. ఈ ఎంపిక లో యూనివర్సిటీ క్యాంపస్ కాలేజీ విద్యార్థినులు మరియు యూనివర్సిటీ అనుభంద ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని లు పాల్గొన్నారు. ఇక్కడ ఎంపిక కా బడిన క్రీడాకారులు వి టి యూ బెల్గాం కర్ణాటక రాష్ట్రంలోని యూనివర్సిటీ లో తారీఖు 5 జనవరి నుండి 24 వరకు నిర్వహించే పోటిల్లో పాల్గొంటారు. క్రీడాకారుల ఎంపిక డాక్టర్ దిల్లీప్ సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ క్యాంపస్ కళాశాల ఫిజికల్ డైరెక్ట్ ర్ డాక్టర్ నల్లగొండ అశోక్ నిర్వహించడం జరిగింది...

సర్వీస్ కమిషన్ సభ్యుడు కారెం రాజీనామా

తాము ఉద్యమ కారులమంటూ వ్యాఖ్య

హైదరాబాద్,డిసెంబర్15 : టీఎస్‌పీఎస్సీలో రాజీనామాల పర్వం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే చైర్మన్ పదవికి జనార్దన్ రెడ్డి రాజీ నామా చేయగా ఆ మరుసటి రోజు ఐదుగురు సభ్యులు రాజీనామా చేశారు. తాజాగా కారం రవీందర్ రెడ్డి కూడా రాజీనామా చేశారు. టీఎస్‌పీఎస్సీలో సిబ్బంది కొరత ఉన్నా నియామక ప్రక్రియ వేగవంతం చేశామని ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి తెలిపారు. ఇద్దరి తప్పిదానికి సంస్థ మనుగడకే నష్టం వచ్చిం దన్నారు. సంబంధం లేని వ్యక్తులు సైతం అప వాదు మోస్తున్నారన్నారు. తాము ఉద్యమకారు లమని, ఎప్పుడూ నిరుద్యోగుల పక్షానే నిలబడతామంటూ రవీందర్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్సీలో మొత్తం ఐదుగురు మెంబర్లున్నారు. ప్రొఫెసర్ బండి లింగారెడ్డి, కోట్ల అరుణ కుమారి, సుమిత్రానంద్ తనోబా, కారం రవీందర్ రెడ్డి, ఆర్.సత్యనారాయణ 2021 మే 21న సభ్యులుగా చేరారు. తాజాగా రవీందర్ రెడ్డి రాజీనామాతో అందరూ రాజీ నామా చేసినట్టు అయింది. గ్రూప్1 ప్రిలిమ్స్, ఏఈఈ, డీఏఓ సహా పలు పోటీ పరీక్షలకు సంబంధించిన క్వశ్చన్ పేపర్లు లీక్ అయ్యాయి. దీంతో అప్పటికే నిర్వహించిన ఆయా పరీక్షలను టీఎస్?పీఎస్సీ రద్దు చేసింది. కొన్ని పరీక్షలను వాయిదా వేసింది. ఈ లీకులతో సంబంధం ఉన్న సుమారు పంద మందిని పోలీసులు అరె స్టు చేశారు. అయితే కమిషన్ సెక్రటరీపై గానీ, సెక్షన్ ఆఫీసర్‌పై గానీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరుద్యోగులు ఆందోళనలు చేశారు. మరోపక్క నిరసనల మధ్యనే రెండోసారి గ్రూప్1 ప్రిలిమ్స్ నిర్వహించారు. కానీ ఈ ఎగ్జామ్ విషయంలో కూడా నిబంధనలు అమలు చేయలేదనే ఆరోపణలతో హైకోర్టు రద్దు చేసింది. ఈ క్రమంలో నిరుద్యోగుల్లో టీఎస్‌పీఎస్సీపై నమ్మకం తగ్గింది. కమిషన్ చైర్మన్, సెక్రటరీ సహా మెంబర్లను తొలగించాలనే నిరుద్యోగులు, రాజకీయ నేతలు డిమాండ్ చేశారు. ఇదే సమయంలో అసెంబ్లీకి ఎన్నికలు రావడంతో ప్రతిపక్షాలకు ఇదే ప్రధాన ఎజెండాగా మారింది. కాంగ్రెస్ పార్టీ ఏకంగా పలు పోటీపరీక్షల షెడ్యూల్‌తో కూడిన జాబ్ క్యాలెండర్‌ను రిలీజ్ చేసింది. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలోనే టీఎస్‌పీఎస్సీ చైర్మన్ పదవి నుంచి జనార్దన్ రెడ్డి తప్పుకున్నారు.

పుట్టగొడుగుల అక్రమ నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి)..

స్థలాలలో జరుగుతున్న వ్యాపారాల పై ప్రైవేట్ వ్యక్తులు వసూలు చేసుకుంటున్నారు అన్న విషయం తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరించడంతో భువనగిరి పట్టణ ప్రధాన రహదారి కబ్జాల మయంగా, అక్రమ వాహనాల, సెవెన్ సీటర్ ఆటోల పార్కింగ్ స్థలాలూ గా మారడంతో వాహన చోదకులకు, కాలినడకన నడిచే పట్టణ ప్రజలు రోడ్డు వైండింగ్ సందర్భంగా కోల్పోయిన మడిగేల యజమానులు అనేక ఇబ్బందులు గురవుతున్న పట్టించుకునే మున్సిపల్, ట్రాఫిక్ అధికారులు కరువయ్యారు. గత పది సంవత్సరాలుగా భువనగిరి పట్టణ పరిధిలో అన్నికరాంతమైతున్న విలువైన స్థలాలను కాపాడుకోవడానికి మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు ట్రాఫిక్ పోలీస్ అధికారులతో మమేకమై చర్యలు చేపట్టాల్సి ఉంటుంది కానీ కొందరు టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ప్రజలు ఇబ్బం దులకు గురవుతున్నారని ఆరోపిస్తున్నారు. అంతేగాక 1961 లో రూపొందించిన భువనగిరి టౌన్ అభివృద్ధి కోసం పొందించిన ప్లాన్ ప్రకారము స్థానికులు రోడ్లను వదిలి నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. రోడ్లపై జరిగే భవన నిర్మాణాలు భవిష్యత్తును దృష్టికి ఉంచుకొని పార్కింగ్ స్థలాలు వదిలి వారి భవనాలను నిర్మించుకునేందుకు మున్సిపల్ అధికారులు హెచ్చరికలతో కూడిన అనుమతులు జారీ చేయాల్సి ఉంటుంది. వివరంగా విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే సత్రమే హైదరాబాద్ నగరంలో చేపట్టుతున్న కూల్చివేతలను చేపట్టకపోతే పట్టణం యావత్ అక్రమ నిర్మాణాలతో విరాజిల్ల వలసి వస్తుంది. ఇదిలా ఉండక గతంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారి గృహ నిర్మాణ కోసం సర్వేనెంబర్ 139 లో ఇళ్లు నిర్మించు కునేందుకు అర్హులైన వారికి 75 చంద్రబాబు అసైన్మెంట్ పట్టా సర్టిఫికెట్లను జారీ చేసింది. అసైన్మెంట్ పట్టా పొందిన పలువురు అసైన్లు బేస్మెంట్లు నిర్మించుకొని కబ్జా ఉ ంచుకున్నారు. అసైన్మెంట్ రూల్స్ నిబంధన మేరకు గృహ నిర్మాణ కోసం పట్టా సర్టిఫికెట్ పొందిన అసైనీ పట్టా సర్టిఫికెట్లు సూచించిన భూమిని విక్రయించేందుకానీ, కుదువ పెట్టేందుకు గాని,క్రయ విక్రయాలను చేపట్టేందుకు ప్రభుత్వం నిషేధించిన విషయం తెలిసిందే. అందుకు విరుద్ధంగా ఒక ప్రైవేట్ కాలేజీలో యజమాని బిఆర్ఎస్ నాయకుడు సర్వేనెంబర్ 139, 157 లో గీత అంజయ్య చిన్న సత్యనారాయణ యాకూబ్ బి అలియాస్ బిబి లకు1994 లో అప్పటి ప్రభుత్వం 75 సెంట్లు మేర పట్టా నెంబర్లు వేసి పట్టాలను మంజూరు చేసింది అందు కు అనుగుణంగా అప్పట్లో వారు బేస్మెంట్ లను కూడా నిర్మించుకొంది. అయితే క్రమ నిర్మాణం చేపడుతున్న భవన నిర్మాణ యజమానీ పేదలకు అసైన్మెంట్ చేసిన ప్రభుత్వ స్థలాలలో బహుళ అంతస్తుల అక్రమ భవననిర్మాణం





ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ఈరపాక నరసింహ, పడిగల ప్రదీప్ ఇతర నాయకులందరు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో చోటు చేసుకుంటున్న అవినీతి అక్రమాలతో పాటు, అన్యక్రాంత మైతున్న కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవడానికి కృషి చేస్తూ అక్రమాలకు పాల్పడుతూ, మున్సిపల్ నిబంధనలకు వ్యతిరేకంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తేనే అక్రమార్కులలో భయం ఏర్పడుతుందని వారు ఎమ్మెల్యే తో కోరారు. అంతేగాక భువనగిరి మున్సిపాలిటీలలో చోటు చేసుకున్న నిధుల దుర్వినియోగంపై, భువనగిరి ప్రదార రహదారి వెడల్పు సందర్భంగా, రోడ్డు, డ్రైనేజ్, నాణ్యత ప్రమాణాలపై, వర్షపు నీరు వస్తే ప్రవహించే దారులపై నిర్మాణ పనులకు చేసిన ఖర్చులు తదితర అంశాలపై సమగ్ర విచారణ కమిటీలు వేసి దోషులను గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు,

చేపడుతున్నా రని పట్టణ ప్రజలు ఫిర్యాదు చేసిన నిద్రను నటిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, ఫిర్యాదులపై విచారణ చేపట్టాం, చూస్తాం పరిశీలిస్తాం, సంబంధిత డాక్యుమెంట్లను కాల్ ఫర్ చేస్తాం అంటూ కాలయాపన చేసేసరికి సదర్ అక్రమ భవన నిర్మాణ యజమాని మూడు నాలుగు నిర్మించుకుంటు న్నాడు, అంతేగాక కోర్టు కేసులలో ఉన్న స్థలాలలో కూడా అక్రమ భవన నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేసిన పట్టించుకునే టీఆర్ఎస్ పాలకవర్గం గానీ అధికారులు గాని లేకపోవడంతో పట్టణంలోని ప్రతి వార్డులలో అక్రమ నిర్మా ణాలు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి అన్న విషయం వాస్తవ మని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా భువనగిరి నియోజకవర్గానికి నూతనంగా ఎన్నికైన

బోధన్ లో వ్యక్తి ఆత్మహత్య యత్నం...

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్
ఓవ్యక్తి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించిన ఘటన బోధన్ పట్టణంలో శుక్రవారం చోటుచేసుకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. రెంజల్ మండల కేంద్రానికి చెందిన గాండ్ల గంగాధర్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని,వీరు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఓ హోటల్ లో పనిచేస్తారని పోలీసులు తెలిపారు. పని నిమిత్తం బోధన్ కి వచ్చిన గంగాధర్ శక్కర్ నగర్ చౌరస్తా వద్ద ఒక్కసారిగా పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు బోధన్ పట్టణ సీఐ వీరయ్య తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని భాదితుణ్ణి పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించడం జరిగిందని పట్టణ సిఐ తెలిపారు. ఆత్మహత్యకు గల వివరాలు తెలియ రాలేదని అతని భార్యకు వివరాలు అడిగి తెలుసుకుంటున్నామన్నారు. ఆత్మహత్య యత్నం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

జాతీయస్థాయి యోగ పోటీలకు జిల్లా సాధకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్
జాతీయస్థాయి యోగా ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లా సాధకులు ఎంపికయ్యారు. యోగాసనా భారత్ ఆధ్వర్యంలో పంజాబ్ రాష్ట్రంలో నిర్వహించనున్న ఈ పోటీలలో జిల్లాకు చెందిన కే. సృజన్ కుమార్, బీ. నిర్ణయ, పి. హాసిత, పి. హాసిని, సిహెచ్ త్రివేణి జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరు ఈ నెల 18 నుంచి 20 వరకు పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ లో గల లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో జరిగే జాతీయస్థాయి యోగాసన పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరికి కే. గంగాధర్ శిక్షకునిగా వ్యవహరిస్తారు. అంతేకాకుండా జిల్లా యోగా సంఘం బాధ్యులు టీ. బాల శేఖర్, జి. సంగీత న్యాయ నిర్నేతలుగా వ్యవహరించ నున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర సంఘం ఉ పాధ్యక్షుడు బి. రామచందర్, ప్రధాన కార్యదర్శి టి. బాల శేఖర్ జిల్లా యోగ సాధకులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

జెఎన్‌టియూ యూనివర్సిటీలో విద్యార్థుల సౌకర్యార్థం హాస్టల్‌లో ఆధునిక రోటి మేకర్

రోటి మేకర్ పని తీరును పరిశీలించిన అధికారులు

పి ఆర్ ఓ ప్రసన్నకుమార్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి
జె ఎన్ టి యూ యూనివర్సిటీ లో పలు హాస్టల్ విద్యార్థులు సౌకర్యం కోసం విజయ్ యన్ రావు ఇండస్ట్రీయల్ అధినేత మూడు లక్షల 75 వేలు విరాళం గా ఇచ్చారు. రోటీ మిషన్ వల్ల పని భారం తగ్గడమే కాకుండా ఎక్కువ రొటీలు తయారు చేసి విద్యార్థులకు అందించే అవకాశం ఉంటుంది. ఆధునిక రోటీ మేకర్ ను ప్రారంభం చేస్తూ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి రోటీ మేకర్ దాత కు యూనివర్సిటీ పక్షం గా విద్యార్థుల పక్షం గా కృతజ్ఞతలు తెలియచేశారు. యన్ రావులా దాతలు ముందు కు వచ్చి విద్యార్థులు కు మరి కొన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి ముందు కు రావాలి అన్నారు. ల్యాబ్ లేదా సైన్స్ పరికరాలు, తమకు తోచిన విధంగా యూనివర్సిటీ కి డొనేట్ చేయడం వల్ల తమ పేరు శాశ్వతం గా ఉండి పోతుంది అన్నారు. డైరెక్టర్ ఎ.గోవర్ధన్, ప్రిన్సిపల్ విజయ కుమార్ రెడ్డి, ఫైనాన్స్ ఆఫీసర్, వైస్ ప్రిన్సిపల్ నరసింహ రెడ్డి, వార్డెన్లు, పిఆర్ఓ డాక్టర్ ప్రసన్న యూనివర్సిటీ ఉన్నత అధికారులు రోటి మేకర్ పని తీరును పరిశీలించారు...

స్వయం పరిపాలన దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోచంపాడు లో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఉపాధ్యాయ అనుభవాన్ని తెలియజేసినారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సోఫియాను. పాండురంగ దీపక్. మోయిస్. కిషోర్. సోహెల్. సోనీ .కౌశిక .రమ్య శ్రీక .శివాని. జెరిపిశా. ఉపాధ్యాయులుగా ఈ కార్యక్రమంలో వ్యవహరించారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 15-12-2023

భక్తి మార్గం ద్వార క్రమశిక్షణ

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారు పరమపవిత్ర మైన ధనుర్మాస ఆగమనం సందర్భంగా ఖమ్మం పర్యటనలో భాగంగా జెడ్పీ సెంటర్ వికాస తరంగిణి జిల్లా అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు నివాసానికి వచ్చి సేవాకాలం , తీర్థాగోష్ఠి వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రసంగించారు . భక్తి మార్గంలో నడవాలి అలా నడిచినప్పుడే మనము దేశం పట్ల , దైవం భట్ల భక్తిశద్ధలు కలిగి క్రమశిక్షణతో ఉంటాము . అలాగే మన తర్వాత తరానికి పిల్లలను భక్తి మార్గంలో నడిపిస్తూనే వారు మంచి మార్గాన్ని ఎన్నుకొని కుటుంబానికి మరియు సమాజానికి ఉపయోగపడతారు . అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు . ఈ కార్యక్రమంలో వెంపటి లక్ష్మీనారాయణ , పారేపల్లి లక్ష్మీనారాయణ , మధుసూదన్ రావు , పొట్ల మాధవరావు , పావని , సుజాత నాగమణి , తాయారమ్మ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . తదుపరి జాబిల్లి హెూమ్స్ లో నిర్వహించిన సుదర్శన నారసింహ హెూమమం లో పాల్గొని భక్తులకు మంగళాశాసనములు అందించారు.

భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా

నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య సమరంలో సర్దార్ పటేల్ చేసిన కృషి అపూర్వమని అన్నారు. ఆయన స్వాతంత్ర్య ఉద్యమ సమయంలోనే కాకుండా ప్రస్తుత రోజుల్లో కూడా దేశంలోని యువతకు స్ఫూర్తి దాయకంగా నిలిచారని అన్నారు. ఆయన ఆశయాలకై కృషి చేద్దామని అన్నారు. ఈ కార్య క్రమంలో ఓబీసీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ అక్కినపల్లి సాయి, శంకర్ రెడ్డి, వినయ్, ఫణింద్ర, సంతోష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మధుయాష్కి గౌడ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కి గౌడ్ జన్మదిన వేడుకలు ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హస్తినాపురం డివిజన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. హస్తినాపురం డివిజన్ కు చెందిన అడ్వకేట్ చలిచీమల మోహన్ ఆధ్వర్యంలో మధు యాష్కి గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని హస్తినా పురం, భైరమల్ గూడ కీర్తన ఫౌండేషన్ లో సుమారు 120 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సంద ర్భంగా ఆయన మహిళలు వృద్ధులు చిన్నారులకు తన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా చలి చీమల మోహన్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తనదైన శైలిలో పోరాటం కొనసాగించి తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యునిగా ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు.ఇటీవల ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచి మెజారిటీ ఓట్లు సంపాదించి నైతిక విజయం సాధించారన్నారు. భవిష్యత్తులో మధుయాష్కి గౌడ్ రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భాస్కరాచారి, నాగరాజ్, వినీల్, సంతోష్, రాజీవ్ రెడ్డి, ప్రభు రాజ్ తదితరులు పాల్గొన్నారు..

మనం పొందిన రక్షణ పట్ల

దేవునికి కృతజ్ఞులై జీవించాలి

తిరిగి జన్మించడం అంటే నీతి మూలంగా, ఆత్మ మూలంగా పుట్టడం

రెండుసార్లు జన్మించిన అసలైన భూసురుడు అరుణ్ కుమార్

అరుణ్ నాకు తోబుట్టువు తమ్ముడు లాంటివాడు

దేవుడు ఇతన్ని పుట్టించి నాకు లోకాన్ని సుందరంగా చేశాడు

అరుణ్ కుమార్ షష్టిపూర్తిలో ఐపిబిపి వ్యవస్థాపకుడు డాక్టర్ అద్దంకి రంజిత్ ఓఫిర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మానవ జన్మ ఎత్తిన మనం.. మనం పొందిన రక్షణ వల్ల దేవు నికి కృతజ్ఞులై జీవించాలని ఇండియా ప్రజాబంధు పార్టీ వ్యవస్థాపకుడు, అపొస్తలుడు డాక్టర్ అద్దంకి రంజిత్ ఓఫిర్ అన్నారు. ఇండియా ప్రజాబంధు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆర్ కె పి, ఓఫీర్ మినిస్ట్రీస్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ మద్దెల అరుణ్ కుమార్ షష్టిపూర్తి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ఆన్లైన్ ద్వారా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శైశవ, బాల్య, కౌమార, యవ్వన దశ అనంతరం వివాహితునిగా, ఇద్దరు కుమార్తెల తండ్రిగా, సత్రైస్తవ గృహస్తినిగా, సత్య సైనికునిగా, సత్య సంబందిగా, సత్యానికి బంధమైన ఆధారం అగాపే సంపూర్ణ సువార్త సంఘంలో ఒక సజీవ రాయిగా ఉ ంటూ ఈ మజిలీలో 60 ఏళ్ళు పూర్తి చేసుకుని 61లో అడుగుపెడుతున్న అరుణ్ కుమార్ జయంతి దంపతులు దేవుని మహా కృపను పొందారని, ఆయనకు సహకరించిన సాటి అయిన ధర్మపత్ని, సహా ధర్మచారిని.. వంద, వేలాది ఆత్మీయ బిడ్డలను అనుగ్రహించి ఈ మహెూత్సవం వైభవంగా జరుపు కోవడం గొప్ప విషయం అన్నారు. వీరికి, వీరి కుటుంబానికి దేవుని మెండైన ఆయువు, ఆరోగ్య ఆశీర్వాదాలను ప్రసాదించాలన్నారు. అరుణ్ కుమార్ స్వయానా సోదరుడు కాకపోయినప్పటికీ తోబుట్టువు తమ్ముడు లాంటివాడని, దేవుడు అరుణ్ ను పుట్టించి తనకు లోకాన్ని సుందరంగా చేశాడని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అయితే మనం పొందిన రక్షణకు దేవునికి అనుక్షణం వందనాలు, కృతజ్ఞతలు చెల్లించాలన్నారు. అంతేకాకుండా ప్రతి వేకువ జామున దేవుని ఆరాధించాలని, సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు దేవునికి స్తోత్ర ములు చెల్లించాలని ఉద్బోధించారు. ఇదిలా ఉండగా ఒకసారి జన్మించిన వారు జన్మదినం జరుపుకోకూడదని, ప్రతి ఒక్కరికి మానవజన్మ సహజమే అయినప్పటికీ తిరిగి జన్మించడం అంటే నీతి మూలంగా, ఆత్మ మూలంగా జన్మించడం అని అర్థం అన్నారు. ఒకసారి జన్మించి తిరిగి జన్మించని వారు నిత్య నరకాగ్ని గుండంలో కే వెళ్తారన్నారు. అగ్నిగుండంలో, పాతాళంలో పడిన వారికి హ్యాపీ బర్త్డే అని చెప్తే వారు అయ్యో.. నేను పుట్టకపోయినా బాగుండునేమో అని, ఇక పాపిగానే జన్మించి పాపిగానే జీవితం ముగుస్తుందని భావించాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. అందుకే ఆత్మ మూలంగా, నీతి మూలంగా జన్మించడం చాలా అవసరం అన్నారు. పుట్టినరోజు అనేది నూతన జన్మ పొందిన వారికే ఉంటుంది అనేది దీని సారాంశం అన్నారు. మానవ జన్మతో పా టు నీతి మూలంగా, ఆత్మ మూలంగా జన్మించిన వారిని ద్విజులు అని అంటారని చెప్పారు. వారే యేసుక్రీస్తును సొంత రక్షకునిగా అంగీకరించి సాధారణ జన్మతో బాప్తీస్మం పొంది నీతిమంతులుగా ఆత్మ మూలంగా జన్మించారన్నారు. రెండుసార్లు జన్మించిన వీరు అసలైన భూసురులని, అందులో అరుణ్ కుమార్ భూసురుడే అని ఆయన ఉద్బోధించారు. అయితే మొదటి జన్మ ద్విజులకు ఆనందకరం, అర్థవంతం, సమంజసం, న్యాయం అని అన్నారు. సాధారణంగా పుట్టినరోజున విందు వినోదం కోసం కాకుండా దేవున్ని స్తుతించే సమాజ కూటంగా జరుపుకో వాలన్నారు. అలాంటి సమాజ కూటం ఈరోజు అరుణ్ కుమార్ షష్టిపూర్తిని జరుపుకోవడం ఎంతోమందికి స్ఫూర్తిదాయక మన్నారు. ఆయన జన్మలో ఒక అర్థం, సార్థకత ఉందని అందులోను ఓఫీర్ కుటుంబంలో ఒక సభ్యునిగా ఉండటం గర్వకారణంగా భావిస్తున్నానన్నారు. రెండవ జన్మ అనేది మొదటి జన్మను ఆనందకరంగా మార్చేదని, రెండవ జన్మ అనేది మొదటి జన్మ శుభదినంగా మార్చేదని ఆయన ఉపమానం ద్వారా వివరించారు. ఈ జన్మదినాన్ని దేవుని స్తుతించిన శుభది నంగా భావించాలని ఆయన హితవు పలికారు. ఇందులో భాగంగా ఆయన ఆన్లైన్ ద్వారా ప్రార్థనతో కేక్ కట్ చేసి అరుణ్ కుమార్ దంపతులను ఆశీర్వదించారు. అదేవిధంగా వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన వక్తలు, ప్రముఖులు అరుణ్ కుమార్ సేవలను కొనియాడి ప్రశంసించారు. అంతే కాకుండా ఆయన సంఘ సభ్యులంతా ఘనంగా సన్మానించి ఆయన నుంచి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఓఎంఐ జనరల్ సెక్రటరీ ఎం. దయాసాగర్, డిసిప్లినరీ కమిటీ ప్రెసిడెంట్ జి. సైమన్, కర్ణాటక ఆర్ కె పి ప్రెసిడెంట్ జోసఫ్ దిలీప్, ఐపిబిపి నేషనల్ ట్రెజరర్ టీ. నర్సింలు, టీఎస్ ఐపిబిపి జనరల్ సెక్రెటరీ ఐ. సునీల్ ఆర్మ్రాంగ్, ఓఎంఐ నేషనల్ జనరల్ సెక్రెటరీ వై. అబ్బులు, టీఎస్ ఆర్ కే పి ప్రెసి డెంట్ జి. వెంకటేష్, సత్యానందం, పాల్, బాబు, పైడిరాజు, యేసు బాబు శివయ్య, సునీల్, థామస్ రాజ్ కుమార్, విజయ్ కుమార్, సంఘ సభ్యుల కుటుంబాలు పాల్గొన్నారు.

అదుపుతప్పి పల్టీ కొట్టిన బాపట్ల వ్యవసాయ కూలీల ఆటో ట్రాలీ

15 మందికి తీవ్ర గాయాలు

భువనగిరి ఏరియా ఆసుపత్రిలో చికిత్స

ప్రాణాపాయ స్థితిలో ఉన్న 8 మంది కూలీలకు గాంధీకి తరలింపు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

బ్రతుకుతెరువు కోసం సుధీర ప్రాంతం నుండి ఈ ప్రాంతానికి తరలివచ్చిన వ్యవసాయ కూలీలపై విధి వక్రీకరించింది. తమ పనులు పూర్తి చేసుకొని నివసించే తలాలకు తిరిగి వస్తుండగా 30 మంది వేసా కూలీలతో ప్రయాణిస్తున్న ఆటో ట్రాలీ అదుపుతప్పి పల్టీ కొట్టడంతో ఆహాకారాలు మిన్నంటాయి. భువనగిరి మండలం గొల్లపల్లి గ్రామ సమీపంలోని చిన్నోళ్ల బావి వద్ద బాపట్ల జిల్లాకు చెందిన 30 మంది వ్యవసాయ కూలీలు బతుకుదెరువు కోసం తమ కుటుంబాలతో తరలివచ్చారు. ఈ ప్రాంతంలో వరి నాట్లు వేసే కూలీలు దొరకకపోవడంతో వేషాలు అనేక ఇబ్బందులు గురవుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల నుండి వివిధ కూలీ పనులపై ఈ ప్రాంతానికి జీవనోపాది కోసం వస్తుంటారు. ఇందులో భాగంగా బాపట్ల జిల్లాకు చెందిన 30 మంది కూలీలు ఈ ప్రాంతానికి గత కొంతకాలంగా వచ్చి నివసిస్తున్నారు. యాసంగి సీజన్ కావడంతో వరినాట్ల వేసే కూలీలకు డిమాండ్. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యవసాయ కూలీలు ఎకరాకు ఇంత అని గుత్తా పై మాట్లాడుకొని వరి నాట్లు వేస్తుంటారు. ఇందులో భాగంగా పటిదారు చెందిన వరి పొలంలో నాట్లు వేసేందుకు ఉదయాన్నే చేరుకొని గుత్తాపై తీసుకున్న పనులు కాబట్టి ఆలస్యమైనప్పటికీ వరి నాట్లు పూర్తిచేసుకుని శుక్రవారం రాత్రి తీసుకెళ్లిన ఆటో ట్రాలీ పై 30 మంది వ్యవసాయ కూలీలు బొల్లెపల్లి రావడానికి తిరుగు ప్రయాణం అయ్యారు. మార్గ మధ్యలో 30 మంది వ్యవసాయ కూలీలతో వస్తున్న ఆటో ట్రాలీ అదుపుతప్పి పల్టీ కొట్టింది. అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులందరూ ప్రమాదానికి గురయ్యారు. క్షతగాత్రుల ఆహాకారాలతో ఆ ప్రాంతమంతా మిన్నటింది. చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు హుటా హుటిన ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి చేరుకొని 108 అంబులెన్స్ కు కబురంపారు. వారు వచ్చేంతలోగా గాయపడిన వారందరికీ కాపాడుతూ అంబులెన్స్ రాగానే క్షతగాత్రులను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన క్షతగాత్రులలో 8 మంది వ్యవసాయ కూలీలు తీవ్రంగా గాయాల పాలు కావడంతో వారి ప్రాణాలు కాపాడేందుకు ఆసుపత్రి డాక్టర్లు ప్రదమ చికిత్స చేసి ప్రభుత్వ అంబులెన్స్ ద్వారా గాంధీ ఆసుపత్రికి తరలించారు.మిగతా వ్యవసాయ కార్మికులకు యుద్ధ ప్రాతిపదికన ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఈ విషయం తెలుసుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆసుపత్రి డాక్టర్లతో ఫోన్లో పరిస్థితులను తెలుసుకున్నారు, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి ప్రాణాలను కాపాడాలని ఆదేశాలు జారీ చేశారు, తీవ్రంగా గాయాల పాలైన క్షతగాత్రులను మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రులకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. క్షతగాత్రుల అహ కారాలతో భువనగిరి ఏరియా ఆసుపత్రి దద్దరిల్లింది. భువనగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని చోటు చేసుకున్న సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పదేండ్ల నిర్బంధం నుంచి తెలంగాణ విముక్తి

(మొదటిపేజీ తరువాయి)

దృష్టితో చూస్తుందన్నారు. అనిచివేతకు, వివక్షకు గురైన ప్రతి వర్గానికి తమ ప్రభుత్వంలో స్థానం ఉంటుందన్నారు. గ్రామీణ అభివృద్ధిలో గత ప్రభుత్వం ప్రచారానికే పరిమితం అయ్యిందన్నారు. ప్రతి గ్రామ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పేరుతో పోర్టల్ తెస్తామని హామీ ఇచ్చామని.. కార్యచరణ రూపొందిస్తామన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కృషి చేస్తాం. ప్రజా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రజావాణి చేపట్టాం. కొత్త ప్రభుత్వం ప్రయాణం ప్రజాసేవకు అంకితం కావాలని కోరుకుంటున్నాను. రైతులు, యువత, మహిళలకు ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలి. ప్రజా సంక్షేమం కోసమే ఆరు గ్యారెంటీలు ప్రకటించాం. హామీలకు చట్టబద్ధత కల్పించే దస్త్రంపై తొలి సంతకం చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతిమాటకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ స్పష్టం చేశారు. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు గ్యారెంటీలు అమలు చేశాం. వచ్చే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీల అమలుకు కార్యాచరణ రూపొందిస్తు న్నాం. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజల ఆరోగ్య భద్రత.. మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. రాజీవ్ ఆరోగ్యశ్రీని ప్రస్తుత అవసరాలకు తగినట్లు తీర్చిదిద్దాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ. 10 లక్షలకు పెంచాం. ఎన్నికల వేళ కాంగ్రెస్ ప్రకటించిన అన్ని డిక్లరేషన్లు అమలు చేస్తాం.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 15-12-2023

బ్యాటింగ్ విభాగంలో కాస్త

సమతూకంగా కేకేఆర్

ఐపీఎల్ 2024 వేలం కోసం కోల్‌కతా ఫ్రాంచైజీ సిద్ధమవుతోంది. వేలంలో ఎక్కువ సంఖ్యలో ఆటగాళ్లను కొనుగోలు చేయాలనే ఒత్తిడిలో కేకేఆర్ ఫ్రాంచైజీ ఉంది. ఇతర జట్లు 6 నుంచి 8 మంది ఆటగాళ్లు కావాల్సి ఉండగా, కోల్‌కతా నైట్ రైడర్స్ టీం మాత్రం ఏకంగా 12 మంది ఆటగాళ్లను ఎంచుకోవాల్సి ఉంది. ఈ ఖాళీ స్లాట్‌లను భర్తీ చేసేందుకు కేకేఆర్ వద్ద పర్స్‌లో రూ. 32.7 కోట్లు మాత్రమే ఉన్నాయి. ఈసారి కోల్‌కతా ఫ్రాంచైజీ తన జట్టు నుంచి మొత్తం 12 మంది ఆటగాళ్లను విడుదల చేసింది. వీరిలో అత్యధిక సంఖ్యలో ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేకేఆర్ ఈ వేలంలో ఎక్కువ మంది ఫాస్ట్ బౌలర్లను టార్గెట్ చేయాల్సి ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తన జట్టు నుంచి లాకీ ఫెర్గూసన్, శార్దూల్ ఠాకూర్, టిమ్ సౌథీ, ఉమేష్ యాదవ్ వంటి స్టార్ ఫాస్ట్ బౌలర్లను తొలగించింది. ప్రస్తుతం జట్టులో ఆండ్రీ రస్సెల్, వైభవ్ అరోరా తప్ప మంచి ఫాస్ట్ బౌలర్ లేడు. ఇలాంటి పరిస్థితుల్లో డిసెంబర్ 19న జరిగే వేలంలో కనీసం నలుగురైదుగురు స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్లను జట్టులో చేర్చుకోవాల్సిన ఒత్తిడి కేకేఆర్ ఫ్రాంచైజీపై నిలిచింది. ఇక్కడ మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, గుస్ అట్కిన్సన్, గెరాల్డ్ కోయెట్జీ, డేవిడ్ విల్లీ, క్రిస్ వోక్స్ వంటి విదేశీ ఫాస్ట్ బౌలర్లపై దృష్టి పెట్టవచ్చు. జట్టులో ఇద్దరు, ముగ్గురు భారత ఫాస్ట్ బౌలర్లను కూడా చేర్చుకోవాల్సి ఉంటుంది. హర్షల్ పటేల్ లాంటి బౌలర్లను ఈ లిస్టులో ఉండొచ్చు.బ్యాటింగ్ విభాగంలో కేకేఆర్ కాస్త సమతూకంగా కనిపిస్తున్నాడు. అయితే, ఇక్కడ కూడా ఒకరిద్దరు స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్స్ కొరత ఉంది. ఇటువంటి పరిస్థితిలో, కోల్‌కతా ఫ్రాంచైజీ వేలంలో కొంతమంది మంచి బ్యాట్స్‌మెన్స్‌పై కూడా దృష్టి సారించాల్సి ఉంటుంది. ఇక్కడ, విదేశీ బ్యాట్స్‌మెన్‌లలో ఒకటి లేదా ఇద్దరు కీలక పేర్లను లక్ష్యంగా చేసుకుని, వేలంలోకి అడుగుపెట్టే వీలుంది. రిటైన్ చేసిన ఆటగాళ్ల జాబితా: నితీష్ రాణా, రింకూ సింగ్, రహ్మానుల్లా గుర్బాజ్, శ్రేయాస్ అయ్యర్, ఆండ్రీ రస్సెల్, వెంకటేష్ అయ్యర్, అనుకూల్ రాయ్, సునీల్ నరైన్, వైభవ్ అరోరా, హర్షిత్ రానా, సుయాష్ శర్మ, వరుణ్ చక్రవర్తి, జాసన్ రాయ్. రిలీజ్ చేసిన ఆటగాళ్ల జాబితా: షకీబ్ అల్ హసన్, లిటన్ దాస్, ఆర్య దేశాయ్, నారాయణ్ జగదీసన్, మన్‌దీప్ సింగ్, కుల్వంత్ ఖేజ్రోలియా, శార్దూల్ ఠాకూర్, లాకీ ఫెర్గూసన్, ఉమేష్ యాదవ్, టిమ్ సౌతీ, జాన్సన్ చార్లెస్ , డేవిడ్ విస్.

ఏడో నెంబర్ జెర్సీకి రిటైర్మెంట్!

భారత క్రికెట్ జట్టులో మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీది ప్రత్యేక స్థానం. బ్యాటర్, వికెట్ కీపర్‌గానే కాకుండా.. కెప్టెన్‌గా తనదైన ముద్ర వేశాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ సహా 2013 ఛాంపియన్ ట్రోఫీని భారత జట్టుకు ధోనీ అందించాడు. మూడు ఐసీసీ ట్రోఫీలు సాధించిన ఏకైక కెప్టెన్‌గా ధోనీ అరుదైన రికార్డు నెలకొల్పాడు. ప్రపంచ అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా కొనసాగిన మహీ.. 2019లో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చాడు. భారత జట్టుకు ఎంతో సేవ చేసిన ధోనీ గౌరవార్థం బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకుంది.ఎంఎస్ ధోనీ 'జెర్సీ నంబర్ 7'కి రిటైర్ ఇవ్వాలని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఈ జెర్సీ ధరించి భారత క్రికెటర్ ఎవరూ ఇకపై అంతర్జాతీయ క్రికెట్ ఆడరు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ 'జెర్సీ నంబర్ 10'కి బీసీసీఐ గతంలో రిటైర్ ఇచ్చిన విషయం తెలిసిందే. జెర్సీ నంబర్ 10 తర్వాత ఇప్పుడు జెర్సీ నంబర్ 7కు బీసీసీఐ రిటైర్ ఇచ్చింది. భారత క్రికెట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా.. ఎంఎస్ ధోనీకి ఈ అరుదైన గౌరవం ఇచ్చినట్లు బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు.

పుట్టినరోజున చరిత్ర సృష్టించిన చైనామన్

తన 29వ పుట్టినరోజున కుల్దీప్ ఐదు వికెట్లు తీయడం ప్రత్యేకమైనది. ఈ స్పెషల్ రికార్డ్‌తో తన పుట్టినరోజు నాడు 3 వికెట్లు తీసిన టీమిండియా మాజీ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ రికార్డును కుల్దీప్ బద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ 2.5 ఓవర్లు బౌలింగ్ చేసి 17 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో పాటు అంతర్జాతీయ టీ20లో రెండుసార్లు ఐదు వికెట్లు పడగొట్టిన ఘనత సాధించాడు. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో మ్యాచ్‌లో టీమిండియా 106 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను 1-1తో ముగించింది. బ్యాటింగ్‌లో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, యశస్వీ జైస్వాల్ రాణించగా, బౌలింగ్‌లో కుల్దీప్ యాదవ్ 5 వికెట్లు పడగొట్టి కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ 2.5 ఓవర్లు బౌలింగ్ చేసి 17 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో పాటు అంతర్జాతీయ టీ20లో రెండుసార్లు ఐదు వికెట్లు పడగొట్టిన ఘనత సాధించాడు. భారత్ తరపున అత్యధిక టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లు తీసిన భువనేశ్వర్ కుమార్ రికార్డును సమం చేశాడు.వీరిద్దరితో పాటు యుజ్వేంద్ర చాహల్, దీపక్ చాహర్ కూడా భారత్ తరపున టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఐదు వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో కుల్దీప్ డేవిడ్ మిల్లర్, డోనోవన్ ఫెరీరా, కేశవ్ మహరాజ్, నాంద్రే బెర్గర్, లిజాడ్ విలియమ్స్ వికెట్లు తీశాడు.ముఖ్యంగా 29వ పుట్టినరోజున కుల్దీప్ ఐదు వికెట్లు తీయడం విశేషం. దీంతో తన పుట్టినరోజు నాడు 3 వికెట్లు తీసిన టీమిండియా మాజీ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ రికార్డును కుల్దీప్ బద్దలు కొట్టాడు. అతని పుట్టినరోజున అంటే డిసెంబర్ 12, 2009, మొహాలీలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో యువరాజ్ సింగ్ 23 పరుగులు చేసి మూడు వికెట్లు తీశాడు. ఇప్పటి వరకు ఇదే రికార్డుగా నిలిచింది. భారత్ తరపున ఇప్పటివరకు 34 టీ20 మ్యాచ్‌లు ఆడిన కుల్దీప్ 6.68 ఎకానమీతో 58 వికెట్లు పడగొట్టాడు.

అత్యంత ఖరీదైన ఆటగాడు,

కామెరాన్ గ్రీన్..

ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్నట్లు వినిపిస్తున్నాయి. '7 క్రికెట్' కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో గ్రీన్ మాట్లాడుతూ, తాను పుట్టినప్పటి నుంచి తీవ్రమైన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నానని పేర్కొన్నాడు. మా అమ్మ 19వ వారం ప్రెగ్నెన్సీ స్కాన్ సమయంలో నాకు ఈ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది' అంటూ తెలిపాడు. 'నాకు ఈ వ్యాధి లక్షణాలు లేవు. కానీ, నేను అల్ట్రాసౌండ్ ద్వారా ఈ వ్యాధిని గుర్తించాను. నేను 12 ఏళ్లు మాత్రమే జీవించగలనని వైద్యులు మొదట్లో చెప్పారు. కానీ, నేను నా ఆహారాన్ని అలాగే నా కెరీర్‌ను మార్చుకున్నాను. ఇది నా జీవితాన్ని మరింత పొడిగించింది' అంటూ షాక్ ఇచ్చాడు. 'నా కిడ్నీలు ఇతర కిడ్నీల మాదిరిగా శరీరంలో రక్తాన్ని ఫిల్టర్ చేయవు. ఇవి 60 శాతం రక్తాన్ని మాత్రమే ఫిల్టర్ చేయగలవు. ప్రస్తుతం ఈ వ్యాధి రెండో దశలో ఉంది. ఇది ఐదవ దశకు చేరుకున్నప్పుడు, నేను కిడ్నీ మార్పిడి లేదా డయాలసిస్ చేయించుకోవలసి ఉంటుంది' అంటూ తెలిపాడు. గ్రీన్ ఐపీఎల్ కెరీర్ గురించి మాట్లాడితే.. గత ఐపీఎల్ వేలంలో గ్రీన్‌ను ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ రూ.17.50 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ, ఈ ఎడిషన్‌లో ముంబైకి చెందిన జట్టు గ్రీన్‌ని దక్కించుకుంది. కాగా, గ్రీన్ ఐపీఎల్ 2023లో 16 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో అతను 50.22 సగటు, 160.28 స్ట్రైక్ రేట్‌తో 452 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి.ఫాఫ్ డు ప్లెసిస్ (కెప్టెన్), గ్లెన్ మాక్స్‌వెల్, విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, అనుజ్ రావత్, దినేష్ కార్తీక్, సుయాష్ ప్రభుదేసాయి, విల్ జాక్స్, మహిపాల్ లోమ్రోర్, కర్ణ్ శర్మ, మనోజ్ భాండాగే, మయాంక్ డాగర్ (నుంచి), విజయ్‌కుమార్ వైషాక్, ఆకాష్ దీప్, మహమ్మద్ సిరాజ్, రీస్ టాప్లీ, హిమాన్షు శర్మ, రాజన్ కుమార్, కామెరాన్ గ్రీన్ (నుంచి).

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీం విడుదల చేసిన ఆటగాళ్లు..

వనిందు హసరంగా, హర్షల్ పటేల్, జోష్ హేజిల్‌వుడ్, ఫిన్ అలెన్, మైకేల్ బ్రేస్‌వెల్, డేవిడ్ విల్లీ, వేన్ పార్నెల్, సోనూ యాదవ్, అవినాష్ సింగ్, సిద్ధార్థ్ కౌల్, కేదార్ జాదవ్.

ధోనీకి అరుదైన గౌరవం

ముంబై: టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి అరుదైన గౌరవం లభించింది. ధోనీ ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. టీమిండియాకు ధోనీ అందించిన అరుదైన సేవలకు గుర్తింపుగా భారత క్రికెట్ బోర్డు (బిసిసిఐ) అరుదైన రీతిలో గౌరవించింది. ధోనీ ధరించిన జెర్సీ నెంబర్7కు కూడా బిసిసిఐ రిటైర్మెంట్ ప్రకటించింది. ధోనీ ధరించిన ఏడో నెంబర్ జెర్సీని ఎవరికీ కేటాయించకూడదని బిసిసిఐ నిర్ణయించినట్లు తెలిసింది. అయితే దీనిపై బోర్డు నుంచి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. అయితే ధోనీ చారిత్రక ప్రదర్శనను దృష్టిలో పెట్టుకుని అతిని జెర్సీ ఇతర ఆటగాళ్లకు కేటాయించకూడదనే నిర్ణయానికి బిసిసిఐ వచ్చినట్టు సమాచారం. ఇప్పటి వరకు భారత క్రికెట్ చరిత్రలో దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్‌కు మాత్రమే ఇలాంటి అరుదైన గౌరవం లభించింది. సచిన్ ధరించిన జెర్సీ నంబర్10ను ఇతర ఆటగాళ్లకు కేటాయించకూడదని బిసిసిఐ నిర్ణయం తీసుకుంది. తాజాగా ధోనీకి ఇలాంటి గౌరవమే అందించాలని భారత క్రికెట్ బోర్డు భావిస్తున్నట్టు తెలిసింది.

ముంబై కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా..

మరి రోహిత్ పరిస్థితి ఏంటి?

ముంబై ఇండియన్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. ముంబై ఇండియన్స్ ఐపిఎల్ 2024 సీజన్‌కు టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యను కెప్టెన్‌గా నియమించింది. ఇటీవల గుజరాత్ టైటాన్స్ నుంచి ట్రేడింగ్ ద్వారా తీసుకున్న ముంబై అతడికి వెంటనే కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ నిర్ణయంతో ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ భవిష్యత్ ఏంటన్నది చర్చనీయాంశంగా మారింది. 2022లో గుజరాత్ టైటాన్స్‌కు ఐపిఎల్ కిరీటాన్ని అందించాడు హార్దిక్. కెప్టెన్‌గా తన అద్భుతమైన కెరీర్‌లో ఐదు ఐపిఎల్ ట్రోఫీలను అందించిన జట్టుకు రోహిత్ శర్మ ఇకపై నాయకత్వం వహించడన్న విషయం తెలుసుకున్న అతని ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. ఇప్పటి వరకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్ రోహిత్. ఈ నిర్ణయంతో ముంబై ఇండియన్స్ భవిష్యత్తు కోసం జట్టును బలోపేతం చేయడంపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యా ఐపీఎల్ 2024 సీజన్‌కు ముంబై ఇండియన్స్‌కు కెప్టెన్సీని స్వీకరిస్తాడు అని ముంబై ఇండియన్స్ గ్లోబల్ ఆఫ్ పెర్ఫార్మెన్స్ హెడ్ అయిన క్రిక్‌బజ్‌తో మహేల జయవర్ధనే అన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 15-12-2023

బబుల్‌గమ్ ట్రైలర్ లాంచ్

పాపులర్ యాంకర్ సుమ కనకాల కుమారుడు రోషన్ కనకాల హీరోగా ఎంట్రీ ఇస్తున్న చిత్రం బబుల్‌గమ్ . రవికాంత్ పేరెపు దర్శకత్వంలో వస్తోన్న ఈ చిత్రంలో మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే లాంఛ్ చేసిన బబుల్‌గమ్ ప్రీ లుక్ పోస్టర్, సాంగ్స్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం బబుల్‌గమ్ ట్రైలర్‌ను లాంఛ్ చేశారు. నా డెస్టినీలో ఏం రాసిపెట్టిందో నాకు తెల్వదు. కానీ నచ్చినట్టు మార్చుకుంటా.. కావాల్సింది లాక్కొని తెచ్చుకుంటా.. అంటూ హీరో చెప్పే డైలాగ్స్ షురూ అయింది ట్రైలర్. ఎవడు పడితే వాడు చేతులేశాడనుకో.. చేతులు నరికేస్తానంటున్నాడు రోషన్. హీరోహీరోయిన్ల డిఫరెంట్ లవ్ ట్రాక్‌తో సాగుతున్న ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ప్రేమ బబుల్ గమ్ లాంటిది.. మొదట్ల తీయగుంటది.. తర్వాత అంటుకుంటది.. షూస్ కింద, థియేటర్లల్ల సీట్ల కింద అంత ఈజీ కాదురరేయ్ పండవెట్టేస్తది.. అంటూ సాగే డైలాగ్స్‌తో సాగుతున్న బబుల్ గమ్ టీజర్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. బబుల్‌గమ్‌లో ప్రీ లుక్ పోస్టర్‌లో హీరోహీరోయిన్లు సూపర్ రొమాంటిక్ మూడ్‌లో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తుండగా.. సురేశ్ రగుతు సినిమాటోగ్రాఫర్. క్షణం, కృష్ణ అండ్ హిజ్ లీల సినిమాల తర్వాత రవికాంత్ పేరెపు దర్శకత్వంలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు బాగానే ఉన్నాయి. ఈ చిత్రం డిసెంబర్ 29న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ-మహేశ్వరి మూవీస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

నా 21 ఏళ్ల కెరీర్‌లో బెస్ట్ డైరెక్టర్

ప్రశాంత్ నీల్‌పై ప్రభాస్ కామెంట్స్

గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ కాంపౌండ్ నుంచి వస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ సలార్ యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా రానుండగా.. తొలిపార్ట్ డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ తేదీ పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ అభిమానులను ఖుషీ చేస్తున్నారు మేకర్స్. సలార్ మరో వారంలో సందడి చేయనుండటంతో ప్రభాస్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలు తెగ వైరల్ అవుతున్నాయి. కేజీఎఫ్ డైరెక్టర్ గురించి మాట్లాడుతూ..ప్రశాంత్ నీల్ నా 21 ఏండ్ల కెరీర్‌లో ఉత్తమ డైరెక్టర్ అని చెప్పుకొచ్చాడు. గత 21 ఏండ్లలో నాకు ఒక్కసారి కూడా ఇలాంటి ఆలోచన రాలేదు. కేవలం నెలలోనే మేమిద్దరం చాలా క్లోజ్ అయ్యాం. ప్రశాంత్‌నీల్‌తో భారీ కమర్షియల్ సినిమా చేస్తున్నానని చెప్పాడు ప్రభాస్. ఇటీవలే సలార్ ఫస్ట్ సింగిల్ సూరీడే లిరికల్ వీడియో సాంగ్‌ను లాంఛ్ చేశారు మేకర్స్. సూరీడే గొడుగు పట్టి.. వచ్చాడే భుజం తట్టి చిమ్మ చీకటిలో నీడలా ఉండెటోడు.. అంటూ సాగుతున్న ఈ పాట సలార్, వరద రాజ మన్నార్ స్నేహం నేపథ్యంలో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేసిన సూరీడే లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట వ్యూస్ పంట పండిస్తూ.. టాక్ ఆఫ్ ది టౌన్ నిలుస్తోంది. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. జగపతిబాబు, బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

తెలుగులో హిట్టు కొడుతున్నా

పరభాషల్లో పట్టు సాధించని నాని

నేచురల్ స్టార్ నాని ఈ మధ్యకాలంలో సినిమా సినిమాకి వ్యత్యాసం చూపిస్తూ కొత్త కథలతో వరుస సక్సెస్ లు అందుకుంటున్నాడు. అతని కెరియర్ పరంగా చూసుకున్న ఫెయిల్యూర్స్ చాలా తక్కువ ఉంటాయి. దీనికి కారణం ఎక్కువగా యూత్, ఫ్యామిలీ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యే కథలని ఎంపిక చేసుకోవడమే. రీసెంట్ గా హాయ్ నాన్న సినిమాతో మరో హిట్ ని నాని తన ఖాతాలో వేసుకున్నాడు. నాని శ్యామ్ సింగరాయ్, అంటే సుందరానికి, దసరా, హాయ్ నాన్న సినిమాలు తెలుగుతో పాటు ఇతర భాషలలో కూడా రిలీజ్ అవుతున్నాయి. అయితే తెలుగులో సక్సెస్ అందుకొని ప్రేక్షకులని మెప్పిస్తొన్న ఈ సినిమాలు ఇతర భాషలలో మాత్రం ఆశించిన స్థాయిలో రీచ్ కావడం లేదు. ప్రమోషన్స్ గట్టిగానే చేస్తోన్న ప్రేక్షకులని థియేటర్స్ వరకు రప్పించుకోలేకపోతున్నాడు. దీనికి భిన్నంగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ మాత్రం తన ఫ్లాప్ సినిమాలతో కూడా ఇతర భాషలలోకి బాగా రీచ్ అయ్యాడు. ఒకప్పుడు నాని హీరోగా చేసిన ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాలో విజయ్ దేవరకొండ ఫ్రెండ్ పాత్రలో నటించిన విషయం తెలిసిందే. ఇక విజయ్ గీతాగోవిందం సినిమా తెలుగుతో పాటు తమిళంలో కూడా మంచి హిట్ అయ్యింది. డియర్ కామ్రేడ్ తెలుగు, తమిళ్ భాషలలో రిలీజ్ చేశారు. పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. లైగర్ సినిమాతో పాన్ ఇండియా లెవల్ లో ట్రై చేశాడు. ఈ సినిమా ప్రమోషన్స్ టైం లోనే విజయ్ కి నార్త్ ఆడియన్స్ నుంచి విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. దానికి తగ్గట్లుగానే మూవీకి కూడా సాలిడ్ ఓపెనింగ్స్ వచ్చాయి.

గుంటూరు కారం సినిమా పాట రగడ

రామజోగయ్యను ఆడుకున్న నెటిజన్లు

సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తోన్న సినిమా 'గుంటూరు కారం' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.సంక్రాంతి బరిలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ప్రస్తుతం మేకర్స్ ప్రమోషన్స్‌ని కూడా మొదలెట్టారు. ఊహించని విధంగా షూటింగ్ జరుపుకున్న ఈ సినిమా.. సంక్రాంతికి రావడం పక్కా అనేలా సిద్ధమవుతోంది. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి విడుదలైన సెకండ్ సింగిల్ మాత్రం.. భారీగా ట్రోలింగ్‌కు గురవుతోంది. 'గుంటూరు కారం'కు సంబంధించి మొదట విడుదలైన 'థమ్ మసాలా' సాంగ్ అందరినీ అలరించింది. అదే ఊపులో సెకండ్ సింగిల్‌కు సంబంధించి విడుదలకు ముందు చేసిన హడావుడి.. సాంగ్‌పై భారీగా అంచనాలను పెంచేసింది. తీరా.. సాంగ్ విడుదలైన తర్వాత ఫ్యాన్స్ అంతా నిరాశకు లోనవుతున్నారు. అందుకు కారణం.. విడుదలకు ముందు చేసిన హడావుడంత గొప్పగా లేకపోవడమే. థమన్ మ్యూజిక్, రామజోగయ్య శాస్త్రి సాహిత్యం.. ఏదీ ఫ్యాన్స్‌కు నచ్చలేదు. అంతే సోషల్ మీడియా వేదికగా.. థమన్‌ని, రామ్‌జోని ఫ్యాన్స్ ట్రోలింగ్ మొదలెట్టారు. ఈ ట్రోలింగ్‌పై అసహనం వ్యక్తం చేసిన రామజోగయ్య శాస్త్రిని మరింతగా ఫ్యాన్స్ టార్గెట్ చేయడంతో చేసేది లేక.. ట్విట్టర్‌కు రామజోగయ్య బై బై చెప్పేశారు. వాస్తవానికి 'ఓ మై బేబీ' అంటూ మహేష్ బాబు, శ్రీలీల మధ్య వచ్చిన ఈ పాటలో.. సూపర్ స్టార్ గత సినిమాలకు లింక్ అయ్యేలా రామజోగయ్య సాహిత్యాన్ని అల్లారు. కానీ ట్యూన్ క్యాచీగా లేకపోవడంతో.. లిరిక్స్ కూడా పెద్దగా శ్రోతలకు ఎక్కలేదు. . అసలు ఇది పాటే నా ఏం ఊహించుకుని రాస్తున్నారు.. ఆ ఇంగ్లీష్ పదాలేంటి? హీరో ఎవరని అనుకుంటున్నారు ఇంత చెత్త పాట ఇంత వరకు వినలేదు అంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా భగ్గుమన్నారు. ఫ్యాన్స్ చేస్తున్న ట్రోలింగ్‌పై స్పందించిన రామజోగయ్య శాస్త్రి.. ప్రతివాడూ మాట్లాడే వాడే... రాయి విసిరే వాడే. అభిప్రాయం చెప్పేదానికి ఒక పద్ధతి ఉంటుంది.

పాట నిడివి తప్ప నిన్నటి పాటకు ఏం తక్కువైందని.. మీకన్నా ఎక్కువ ప్రేమే మాక్కూడా.. అదే లేకపోతే, ప్రేమించకపోతే మా పని మేం గొప్పగా చెయ్యలేం... తెలుసుకుని ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడండి అంటూ ఫ్యాన్స్‌కి వార్నింగ్ ఇచ్చినట్లుగా ట్విట్టర్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. రామజోగయ్య శాస్త్రిపై నెటిజన్లు ఒక రకంగా యుద్ధమే మొదలెట్టారు. ఈ యుద్ధాన్ని తట్టుకోవడం రామ్‌జో వల్ల కాలేదు. అందుకే 'మీకో దండంరా నాయనా' అనేలా ట్విట్టర్ అకౌంట్ మూసేసి.. ముగింపు పలికారు.

సలార్‌లో ఆసక్తి కలిగిస్తున్న

జాంబీ ఫైట్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం సలార్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 22న విడుదల కానుంది. మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ రూమర్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో ఒక జాంబీ ఫైట్ ఉందని తెలుస్తుంది. వందలాది జాంబీలు మూకుమ్మడిగా కలిసి దేవ మీద దాడి చేస్తే.. వాటిని ప్రభాస్ ఊచకోత కోస్తాడని.. ఈ ఒక్క సీక్వెన్స్ సలార్ సినిమాకే హైలెట్‌గా ఉంటుందని ఈ మూవీకి డబ్బింగ్ చెప్పిన టాలీవుడ్ సినీయర్ నటుడు తెలిపాడు. దీంతో అసలు ప్రశాంత్ నీల్ ఏం ప్లాన్ చేశాడో అన్న ఊహే గూస్ బంప్స్ తెప్పిస్తుంది. ఇక ఈ సీన్ వల్లే సినిమాకు ఎ సర్టిఫికేట్ వచ్చినట్లు సమాచారం. ఇక దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతుంది. మరోవైపు ఇటీవలే సలార్ ఫస్ట్ సింగిల్ సూరీడే లిరికల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. సూరీడే గొడుగు పట్టి.. వచ్చాడే భుజం తట్టి చిమ్మ చీకటిలో నీడలా ఉండెటోడు.. అంటూ సాగుతున్న ఈ పాట సలార్, వరద రాజ మన్నార్ స్నేహం నేపథ్యంలో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేసిన సూరీడే లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట వ్యూస్ పంట పండిస్తూ.. టాక్ ఆఫ్ ది టౌన్ నిలుస్తోంది. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. జగపతి బాబు, బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. జగపతిబాబు, బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

మహేంద్ర సింగ్ ధోనీపై ఫిక్సింగ్ ఆరోపణలు..

ఐపీఎస్ అధికారికి 15 రోజుల జైలు శిక్ష

ఐపీఎల్ 2013 బెట్టింగ్ స్కాండల్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ స్కామ్ కారణంగానే చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లపై నిషేధం కూడా విధించారు. అయితే ఇదే స్కామ్‌కు సంబంధించి అప్పట్లో భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జీ సంపత్ కుమార్ తీవ్రమైన ఆరోపణలు చేశారు. ధోని 2013 ఐపీఎల్ సమయంలో బెట్టింగ్, మ్యాచ్ ఫిక్సింగ్‌లకు పాల్పడ్డాడంటూ సంచలన ఆరోపణలు చేశారు సంపత్ కుమార్ . దీంతో ధోని కోర్టును ఆశ్రయించారు. పరువు నష్టం దావా వేశాడు. తాజాగా ఈ కేసును విచారించిన మద్రాస్ హైకోర్టు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జీ సంపత్ కు 15 రోజుల జైలు శిక్ష విధించింది. ఈ మేరకు శుక్రవారం జస్టిస్ ఎస్ఎస్ సుందర్, జస్టిస్ సుందర్ మోహన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం (డిసెంబర్ 15) తీర్పును వెలువరించింది. అయితే ఈ 15 రోజుల శిక్షపై అప్పీలు చేసుకోవడానికి సంపత్ కుమార్‌కు 30 రోజుల గడువు ఇచ్చింది. ఇదే విషయమై గతంలో కొన్ని మీడియా సంస్థలు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి సంపత్ కుమార్ తదితరులపై ధోనీ హైకోర్టులో పరువు నష్టం దావా వేశారు. 2013 ఐపీఎల్ సమయంలో బెట్టింగ్, మ్యాచ్ ఫిక్సింగ్‌లకు పాల్పడ్డాడంటూ తనపై దురుద్దేశపూర్వకమైన ప్రకటనలు, నివేదికలు ఇచ్చారని ధోని కోర్టును ఆశ్రయించాడు. ఈ కేసులో సంపత్ కుమార్ తదితరులు తనపై తప్పుడు ప్రకటనలు చేయకుండా లేదా ప్రచురించకుండా అడ్డుకోవాలని ధోనీ విజ్ఞప్తి చేశాడు. ఈ కేసును విచారించిన హైకోర్టు, ధోనీపై పరువు నష్టం కలిగించే ప్రకటనలు ఇవ్వకుండా మీడియా సంస్థలు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి సంపత్ కుమార్ తదితరులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో అందరూ కోర్టు ఆదేశాలను ఫాలో అయ్యారు. అయితే కోర్టు తీర్పు వెలువరించిన తర్వాత కూడా బెట్టింగ్ స్కామ్ కేసుకు సంబంధించి రిటైర్డ్ ఐపీఎస్ అధికారి సంపత్ కుమార్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధోనీ కోర్టును ఆశ్రయించాడు. ఇప్పుడు ఈ కేసుకు సంబంధించి హైకోర్టు తీర్పు వెలువరించింది. రిటైర్డ్ ఐపిఎస్ అధికారికి 15 రోజుల జైలు శిక్ష విధించింది.

136 పరుగులకే ఇంగ్లీష్ బ్యాటర్లు ఆలౌట్

ముంబై వేదికగా ఇంగ్లండ్ మహిళల జట్టుతో జరుగుతున్న ఏకైక టెస్ట్‌లో టీమిండియా మహిళా టీమ్ పట్టు బిగుస్తుంది. భారత అమ్మాయిలు తలో చేయి వేయడంతో తొలి ఇన్నింగ్స్‌లో 428 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో బ్యాటింగ్ కు దిగిన ఇంగ్లాండ్ బ్యాటర్లు 138 పరుగులకే ఆలౌట్ చేసి 292 రన్స్ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం టీమిండియా పొందింది. దీప్తి శర్మ టెస్ట్‌ల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి (5.3-4-7-5) ఇంగ్లీష్ జట్టు పతనాన్ని శాశించింది. ఇక, దీప్తికి స్నేహ్ రాణా 2 వికెట్లు తీయగా, రేణుక సింగ్, పూజా వస్త్రాకర్ తలో వికెట్ తీసుకున్నారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో నాట్ సీవర్ బ్రంట్ (59) హాఫ్ సెంచరీ మాత్రమే టాప్ స్కోర్‌గా నిలిచింది. మిగతా బ్యాటర్లంతా కనీసం 20 రన్స్ మార్క్ ను కూడా దాటలేకపోయారు. ఆమీ జోన్స్ 12, బేమౌంట్ 10, డంక్లీ 11, హీథర్ నైట్ 11, డేనియెల్ వ్యాట్ 19 రన్స్ చేయగా.. లారెన్ ఫైలర్ 5, కేట్ క్రాస్ ఒకటి, ఎక్లెస్టోన్, చార్లీ డీన్ డకౌట్ అయ్యారు. ఆ తర్వాత సెకెండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన టీమిండియా 14 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 69 రన్స్ చేసింది. ప్రస్తుతం భారత జట్టు ఓవరాల్‌గా 361 పరుగుల లీడ్‌ను సాధించింది. స్మృతి మంధన 26 రన్స్ చేసి ఔట్ కాగా.. షఫాలీ వర్మ (32), యస్తిక భాటియా (7) ప్రస్తుతం క్రీజ్‌లో ఉన్నారు. అయితే, అంతకు ముందు శుభ సతీశ్, జెమీమా రోడ్రిగెజ్, యస్తికా భాటియా, దీప్తి శర్మ అర్ధ శతకాలతో తొలి ఇన్సింగ్స్ లో రెచ్చిపోయి బ్యాటింగ్ చేశారు. కాగా, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (49), స్నేహ్ రాణా (30) రాణించడంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసింది. ఇంగ్లండ్ బౌలర్లలో లారెన్ బెల్, సోఫీ ఎక్లెస్టోన్ తలో 3 వికెట్లు తీసుకోగా.. కేట్ క్రాస్, నాట్ సీవర్ బ్రంట్, చార్లెట్ డీన్ ఒక్కో వికెట్ తీసుకున్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066